# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 24 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 14 - జనవరి- 2025


### పథకాల అమలులో ఎవరికీ సందేహాలు

## అవసరం లేదన్న భట్టివిక్రమార్క

**వ్యవసాయ యోగ్యత కలిగిన భూములకు ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తామని వెల్లడి**

**జాబ్ కార్డు తీసుకొని, 20 రోజులు పని చేసి ఉంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామని వెల్లడి**



హైదరాబాద్: రైతు భరోసాపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతు భరోసా ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు రూ.2,000 కోట్లు, రైతు భరోసాకు రూ.19 వేల కోట్ల చొప్పున ఖర్చు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకాల అమలులో ఎవరికీ సందేహాలు అవసరం లేదన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అమలుకు విధివిధానాలు లోతుగా చర్చించాకే కేబినెట్ ప్రకటన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ యోగ్యత కలిగిన భూములన్నింటికి ఎకరాకు రూ. 12 వేలు చెల్లిస్తామన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా మిగతా..2లో

### కేంద్ర మంత్రి ఇంటికి మెగాస్టార్ చిరంజీవి.. సంక్రాంతి వేడుకలు మామూలుగా లేవుగా..




- రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు
- గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి.

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా..

### పతంగుల జాతర..

## ఆ కైట్స్‌కు భలే గిరాకీ

- పండగ వచ్చిందంటే చాలు యువత కైట్స్ ఎగురవేసేందుకు ఉత్సుకత
- ఎక్కడ చూసినా రంగు రంగుల కైట్స్ చూపరులను కనువిందు
- సంక్రాంతి పండగలో ప్రధానంగా వినిపించేది పతంగులు.



వివరాలు 2లో..



హైదరాబాద్, జనవరి 13: పతంగుల పండుగ అనే పిలుచుకునే సంక్రాంతి పండగు రానే వచ్చింది. సంక్రాంతికి సందర్భంగా స్కూళ్లకు వారం రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో ఇప్పటికే చాలా మంది సొంతూళ్లకు వెళ్లిపోయారు. స్వగ్రామంలో కుటుంబసభ్యుల మధ్య పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. సంక్రాంతి పండగలో ప్రధానంగా వినిపించేది పతంగులు. పండగ వచ్చిందంటే చాలు యువత కైట్స్ ఎగురవేసేందుకు ఉత్సుకత చూపుతుంటారు. కొంత మంది పండుగకు ముందు నుంచే పతంగులను ఎగురవేస్తుంటారు. పండుగ మూడు రోజుల పాటు ఆకాశంలో పతంగుల జాతర

## ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు.. ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..?

- రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్..
- చేతలు గడపదాటడం లేదు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు.
- రైతు భరోసా రూ. 15 వేలు అని చెప్పి రూ. 12 వేలు ఇస్తూ దగా
- వాస్తవాలు ప్రజలకు తెలియాలి. రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసిన తీరుపై చర్చ



హైదరాబాద్: సంగారెడ్డి : కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు.. ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు ప్రసంగించారు. భోగభాగ్యాలను అందించే భోగి పండుగ, కొత్తకాంతులను తెచ్చే సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్.. రైతులను కుడి ఎడమలుగా దగా చేస్తోంది. అడుగడుగునా మోసం చేస్తోంది. రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడపదాటడం లేదు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. రైతు రుణమాఫీ గురించి పాలమూరు జిల్లాలో రెండు నెలల కిందట సీఎం రేవంత్ రెడ్డి రూ. 2 వేల 750 కోట్ల రుణమాఫీ విడుదల చేసినట్టు చెక్ ఇచ్చారు. ఇవాల్టికి కూడా సంగారెడ్డికి డబ్బులు రాలేదు. ఇంతకుముందే మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా రైతులతో మాట్లాడాను. ఎక్కడ కూడా ఒక్క రూపాయి డబ్బు పడలేదని రైతులు చెప్పారు. సీఎం ఇచ్చిన చెక్‌కు విలువ లేదా..? అసలు ఏమన్న గౌరవం ఉందా ఈ ప్రభుత్వానికి. నవంబర్ 30న చెక్ ఇచ్చారు. ఈ రోజుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడలేదు. నువ్వు ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు..? మిగతా..2లో

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు..



2లో

కరీంనగర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పండుగపూట బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. కరీంనగర్ వన్ టౌన్ పీఎస్‌లో ఈ కేసులు నమోదు అయ్యాయి. కరీంనగర్ ఆర్డీవో, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏల ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ యాక్టు 132, 115 (2), 352,292 కింద కేసులు నమోదు అయ్యాయి. మరో ఫిర్యాదు ఆధారంగా 126 (2),115(2) పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆదివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కొట్టుకున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలపై చర్చ జరిగింది. మిగతా..2లో

## పందెం రాయళ్ల పంచాంగం.. వాళ్లదే హవా



వివరాలు 2లో..

**సంక్రాంతి వచ్చిందంటే.. కోడి పందాలు మొదలవుతాయి. కోడి పందాల్లో శుభ ముహూర్తం చూసుకోని మరీ పందెం రాయుళ్లు...**

సంక్రాంతి వచ్చిందంటే.. కోడి పందాలు మొదలవుతాయి. ఈ పందాలను వీక్షించేందుకే కాదు.. వీటిని ఆడేందుకు దేశ విదేశాల నుంచి భారీగా నగదుతో గోదావరి జిల్లాలకు పలువురు వచ్చి వాలతారు. జూదం, బెట్టింగ్ చేసే వాళ్లు కోళ్లపై లక్షల రూపాయిలు.. మరి కొందరైతే కోట్లాది రూపాయిలు పెట్టి ఈ పందాల్లో దిగుతారు. అయితే ఈ కోడి పందాల్లో శుభ ముహూర్తం చూసుకోని మరీ పందెం రాయుళ్లు... మరీ బరిలో దిగుతారని నిర్వాహకులు సోదాహరణగా వివరిస్తున్నారు. కోడిని సంస్కృతంలో కుక్కుట అంటారు. దీంతో ఈ కోళ్ల పంచాంగానికి కుక్కుట శాస్త్రమని పేరు ఉందని చెబుతున్నారు. అయితే ఈ శాస్త్రాన్ని మాత్రం రాసింది ఎవరో.. తెలియదని వారు స్పష్టం చేస్తున్నారు. అంతేకాదు.. ఈ కుక్కుట శాస్త్రంలో ఈ కోళ్ల పందాలకు సంబంధించి ఎంతో విలువైన సమాచారం ఉందని పేర్కొంటున్నారు. అత్యధిక పందెం రాయుళ్లు ఈ శాస్త్రాన్ని తూ చా తప్పకుండా.. పాటిస్తున్నారని వారు సోదాహరణగా వివరిస్తున్నారు. కోడి పందాల్లో ఇవి సైతం ముఖ్యం వారం, తిథి, వర్జ్యం, దిశ, నక్షత్ర బలం అధారంగా అంటే.. కుక్కుట శాస్త్రంలోని అంశాలను పరిగణలోకి తీసుకొని కోడి పుంజులను నిర్వహకులు బరిలో దింపుతారు. ముఖ్యంగా యజమాని జాతక బలంతోపాటు కోడి జాతక బలాన్ని సైతం చూస్తారని పేర్కొంటున్నారు. ఈ రెండు అంశాలు సరిపోలినట్లయితే.. బరిలో నిలిచిన కోడి పుంజు.. తప్పక గెలిచి తీరుతోందని వాటి యజమానులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మిగతా..2లో

## రైతులను నిండా ముంచిన జగన్




విజయవాడ: మూడు నెలల్లో కూటమి ప్రభుత్వం కూలిపోతుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. జగన్ మాటలు వింటుంటే మతి చెలించి మాట్లాడుతున్నారనే అనుమానం కలుగుతోందని మంత్రి మండిపడ్డారు. జగన్ పని తీరు, వ్యవహారశైలి నచ్చక అనేక మంది నేతలు ఆ పార్టీని వీడుతున్నారని, అయినా ఆయన మాత్రం పద్ధతి మార్చుకోవడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్ పార్టీ అధినేత పూర్తిగా నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయాయని, ఆ విషయం ఆయన మాటల ద్వారా అర్థమవుతోందని పార్థసారథి చెప్పుకొచ్చారు.

### ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు




పొదిలి, : మానవతా స్వచ్ఛందసేవ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీ గార్డెన్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మహిళల ముగ్గుల పోటీలు, కోలాటం, కుర్చీలాట, హరిదాసుల కీర్తనలు సాంప్రదాయ వంట కాలు కళ్లకు కట్టేలా తెలియజేస్తూ అలరించాయి. ముందుగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ముగ్గు లను అందంగా అలంకరించారు. వనజాక్షీ ఆధ్వర్యంలో మార్కాపురం నుంచి వచ్చిన కోలాటబృదం ప్రదర్శించిన కోలాటం అక్కడికి వచ్చిన ప్రజలను

### ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు..




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రా కు పోస్టింగ్ ఇవ్వగా.. నంద్యాల ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్ ను నియమించింది. అలాగే కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవరాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

### సోన్‌మార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ..



- ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు.
- జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది.

ఢిల్లి : ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ జమ్ముకశ్మీర్ లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మిగతా..2లో

### కిషన్ రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు...

## ప్రధాని మోదీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన చిరంజీవి

**ఢిల్లీలో సంక్రాంతి సంబరాలు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో సందడి**

**ముఖ్య అతిథిగా ప్రధాని మోదీ... ప్రత్యేక అతిథిగా చిరంజీవి**



ఢిల్లీ : ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఈ సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, చిరంజీవి ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సంబరాలకు కేంద్రమంత్రులు, పీవీ సింధు, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి వంటి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రధాని మోదీతో కలిసి చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేశారు. కిషన్ రెడ్డి ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఇక, సంక్రాంతి వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ సినీ గాయని సునీత తన పాటలతో అందరినీ అలరించారు.

### ఎక్కడున్నా వదిలిపెట్టను..

## డీఎస్పీని బెదిరించిన జగన్..!



- పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ను వైఎస్ జగన్ బెదిరింపులు
- నేతలపై కేసులు పెట్టడంపై మాజీ సీఎం ఆగ్రహం వ్యక్తం
- వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడంపై డీఎస్పీని జగన్ నిలదీశారు.

కడప: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెచ్చిపోయారు. పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ ను వైఎస్ జగన్ బెదిరింపులకు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, నేతలపై కేసులు పెట్టడంపై మాజీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని, నిన్ను వదిలిపెట్టేది లేదంటూ డీఎస్పీ మురళీ నాయక్‌కు జగన్ వార్నింగ్ ఇచ్చారు.

## సోన్‌మార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ..

మొదటి పేజి తరువాయి

టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్–లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్‌లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## ఎక్కడున్నా వదిలిపెట్టను.. డీఎస్పీని బెదిరించిన జగన్..!

### జిల్లాలో వెలుగు చూసిన అరుదైన జంతు జాతి.. ఆందోళనలో ప్రజలు..

మొదటి పేజి తరువాయి

నిన్న (ఆదివారం) తన సోదరుడు వైఎస్ అభిషేక్ రెడ్డి అంత్యక్రియల సందర్భంగా పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి జగన్ వచ్చారు. కార్యక్రమం అనంతరం వెళ్లిపోయే సమయంలో తన హెలీప్యాడ్ వద్దకు డీఎస్పీ మురళీనాయక్‌ను జగన్ రప్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీకి జగన్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడంపై డీఎస్పీని జగన్ నిలదీశారు. విచారణ పేరుతో తమ వారిని వేధిస్తావా? అంటూ ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో నువ్వు ఎక్కడ ఉన్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి, వర్రా రవీంద్రారెడ్డి విషయంలో తప్పు చేస్తున్నావంటూ డీఎస్పీని జగన్ బెదిరించారు. మీరు నమోదు చేస్తున్న కేసులన్నీ తప్పుడు కేసులేనని, టీడీపీ నేతలు చెప్పినట్లుగా వ్యవహరిస్తున్నావంటూ మురళీ నాయక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మారకపోతే భవిష్యత్తులో దారుణ పరిస్థితులు ఎదుర్కొంటావంటూ హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎక్కడ ఉన్నా వదిలిపెట్టనని జగన్ బెదిరింపులకు దిగారు. మాజీ సీఎం స్థాయి వ్యక్తి నేరుగా బెదిరించడంతో డీఎస్పీ మురళీ నాయక్ మౌనంగా ఉండిపోయినట్లు తెలుస్తోంది.

## కేంద్ర మంత్రి ఇంటికి మెగాస్టార్ చిరంజీవి..
## సంక్రాంతి వేడుకలు మామూలుగా లేవుగా..

మొదటి పేజి తరువాయి

కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లోని ఆయన నివాసంలో ఇవాళ(సోమవారం) సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. కాగా, మెగాస్టార్ చిరంజీవి , ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు కేసులు నమోదు..

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సహా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మైక్ తీసుకుని మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన కౌశిక్ రెడ్డి నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్‌ను ప్రశ్నించారు. దమ్ముంటే కాంగ్రెస్ టికెట్‌పై గెలవాలని సవాల్ చేశారు. దీంతో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. వాగ్వాదం కాస్తా ముదిరి ఇద్దరూ ఒకరిపై మరొకరు చేయి చేసుకున్నారు. మంత్రుల ఎదుటే కొట్టుకున్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు కౌశిక్ రెడ్డిని కలెక్టరేట్ నుంచి బలవంతంగా బయటకు లాక్కెళ్లారు. వివాదం నేపథ్యంలో అక్కడంతా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కాగా, బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా మాట్లాడడం ఏంటని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు కౌశిక్ రెడ్డి ఎక్కడుంటే అక్కడ వివాదాలు ఉంటాయని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కైట్స్ ఫెస్టివల్ ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారని పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. సంజయ్‌ను నువ్వు ఏ పార్టీ అని అడిగితే కాంగ్రెస్ పార్టీ అని చెబుతున్నారన్నారు. అలా అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌పై గెలిచి చూపించాలని కౌశిక్ రెడ్డి సవాల్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్ష వల్ల నువ్వు ఎమ్మెల్యేగా గెలిచావని.. అలాంటిది ఆయనపైనే విమర్శలు చేస్తున్నావు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావన్నారు. తాము కచ్చితంగా నిలదీస్తామని.. అడుగడుగునా అడ్డుకుంటామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను అడ్డుకుని దాడి చేయడంపై కరెక్ట్ కాదంటూ మండిపడ్డారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పేదవానికి మేలు జరిగే కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఏ మాత్రం బాగోలేదని మండిపడ్డారు. పోలీసులు అదుపు చేసిన ఆగకపోవడం దారుణమని అన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పథకాల అమలులో ఎవరికీ
## సందేహాలు అవసరం లేదన్న భట్టివిక్రమార్క

మొదటి పేజి తరువాయి

వ్యవసాయ శాఖ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు తీసుకున్న కుటుంబం కనీసం 20 రోజులు పని చేసి ఉండి, సెంటు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందుతుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు కూడా పూర్తిగా అర్హులనే ఎంపిక చేస్తామన్నారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను అధికారులు వెల్లడించాలన్నారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక, ఖరారు జరుగుతుందన్నారు. గ్రామ సభల్లోని అర్హులైన వారికి పథకాల అనుమతి పత్రాలు అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేస్తారన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా? లేదా? అనేది ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షిస్తాయని వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలకమన్నారు.

## ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు..
## ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..?

నీవు ఇచ్చిన చెక్ ఎందుకు పాసైతలేదు. దీనిమీద స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తప్పు చేస్తే చర్య తీసుకోండి. చెక్ బౌన్స్ అయిందా..? లేదా చెక్ దారి తప్పిపోయిందా..? ఎందుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడటం లేదు. అందరికీ రుణమాఫీ అని కొంతమందికే పరిమితం చేశారు. రూ. 2 లక్షల కంటే ఎక్కవ ఉన్న వారు అప్పులు తెచ్చి కడితే కూడా ఇప్పటికీ రుణమాఫీ కాలేదు. బోనస్ బోగస్‌గా మారింది. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని దగా చేశారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ. 15 వేలు అని చెప్పి రూ. 12 వేలు ఇస్తూ దగా చేశారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికలప్పుడు అరచేతిలో వైకుంఠం చూపి.. ఎన్నికలయ్యాక మొండి చేయి చూపిస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఊరేళ్తే రైతులతో మాట్లాడి.. కాంగ్రెస్ సర్కార్ మోసాలను చెప్పండి. రుణమాఫీ బాధలు, బోనస్ మాటలు, పంటల బీమా గురించి మాట్లాడండి. కేసీఆర్ పాలనలో రైతులను కాపాడుకున్నారు.. రేవంత్ 13 నెలలో ఎలా మోసం చేశారో చెప్పండి రైతులకు. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసిన తీరుపై చర్చ పెట్టండి. అయితే ఎగవేతలు.. లేదంటే కోతలు.. ఈ విధంగా రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. రైతుల కష్టాలు తెలుసుకుని వారికి భరోసా ఇవ్వండి.. కాంగ్రెస్ మీద పోరాటానికి సన్నద్ధం కావాలి. ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలను అమలు చేసేలా పోరాటం చేయాలని హరీశ్‌రావు పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు.

# రైతులను నిండా ముంచిన జగన్

మొదటి పేజి తరువాయి



కూటమి ప్రభుత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని, ధాన్యం సేకరణ విషయంలో జగన్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో రైతులకు తెలుసని మంత్రి విమర్శించారు. బిందు సేద్యం, పామాయిల్, మామిడి, ధాన్యానికి మద్దతు ధర వంటి వాటితో అన్నదాతలు సంతోషంగా ఉన్నారని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని తెలిపారు. అందుకే ఈ సంక్రాంతికి గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత సంతోషంగా అన్నదాతలు ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పుకొచ్చారు.

### ఆనందంగా సంక్రాంతి..

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. "రైతుల నుంచి దాదాపు 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లోనే వారికి డబ్బులు చెల్లించాం. అందుకే రైతులు నేడు చాలా సంతోషంగా సంక్రాంతి పండగ నిర్వహించుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాలను రైతులు ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ధాన్యం సేకరించి జగన్ ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోతే మా ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించింది. ధాన్యం సేకరణలో వైసీపీ ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసింది. వైసీపీ ప్రభుత్వంలో అన్యాయంగా రద్దు చేసిన అనేక కార్యక్రమాలను పునరుద్ధరించాం. ప్రతినెలా ఒకటో తేదీ నాటికి పెంచిన పెన్షన్లతో ఇళ్లకు వెళ్లి అందిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతి కుటుంబానికీ రూ.12 వేలు తల్లికి వందనం పేరుతో ఇవ్వబోతున్నాం. సూపర్ సిక్స్‌లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి మా భూమి మాదే అనే ధైర్యం ప్రజలకు కల్పించాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల పొట్ట నింపే కార్యక్రమం సీఎం చేపట్టారు.

### వైసీపీ పాలనలో అధోగతి..

వైసీపీ హయాంలో సంక్రాంతి పండగకు స్వగ్రామాలకు వెళ్లలేమని ఏపీ ప్రజలు బాధపడేవారు. నేడు ఊరూరా రోడ్లు వేయడంతో సొంతూళ్లకు ఆనందంగా వెళ్లారు. ఏపీలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. సంక్రాంతి పండగను సంబరంగా చేసుకుంటున్నారు. పారిశ్రామికంగా ఈ రాష్ట్రం వైసీపీ పాలనలో అధోగతి పాలైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ విదేశీ పర్యటనలు చేపట్టి పెట్టుబడులను తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో చాలా మంది పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారు. గత ప్రభుత్వంలో ఓ పరిశ్రమ పెట్టాలంటే తమకేంటని పాలకులు దోచుకున్నారు. 2018-19లో డేటా సెంటర్?కు 130 ఎకరాలు కేటాయిస్తే వైసీపీ పాలనలో అసలు పట్టించుకోలేదు. రాష్ట్రంలో వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళ్లారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయి.

### లోకేశ్ వల్లే..

చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలంతా పండగ చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ఏపీ గాడిన పడిందని, అభివృద్ధి జరుగుతోందని ప్రజలు నమ్ముతున్నారు. వైసీపీ నేతలు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నారు. జగనన్న కాలనీలకు - ఎన్టీఆర్ నగర్ పేరు సబబేనని భావిస్తున్నాం. జగన్ ఇప్పుడు కూడా నేర ప్రవృత్తితో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికీ తీరు మార్చుకోకుంటే ప్రజలు ఈసారి మరింత బలంగా బుద్ధి చెబుతారు. మూడు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందని జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం. జగన్ పగటి కలలు కంటున్నారా?.. రాత్రి కలలు కంటున్నారా?.. లేక రాజకీయ పరిస్థితులకు మైండ్ చలించి మాట్లాడుతున్నారా? అనే అనుమానం కలుగుతోంది. వైనాట్ 175 అన్న నినాదం ఏమైందో ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలుసు. వైసీపీ నేతల గాలి మాటలను పట్టించుకోమని" చెప్పారు.

# పందెం రాయళ్ల పంచాంగం.. వాళ్లదే హవా

మొదటి పేజి తరువాయి

### పందెం కోళ్లు ఎన్ని రకాలో తెలుసా..?
### ఏ రోజుల్లో ఏ కోడి పుంజు గెలుస్తోందంటే..?

కోడి పుంజుల్లో వివిధ రకాలు ఉన్నాయి.. కాకి, నెమలి, డేగ ఇలా పలు రకాల కోడి పుంజులున్నాయి. కోడి పుంజుల్లోని రకాలన్ను బట్టి.. వాటికి పేర్లు పెడుతోంటారు. అయితే మూడు రోజుల సంక్రాంతి పర్వదినాల్లో తొలి రోజు భోగి. ఈ రోజు.. నెమలి జాతి రకానికి చెందిన కోడి పుంజులు గెలుస్తాయని చెబుతున్నారు. ఇక రెండో రోజు సంక్రాంతి. ఈ రోజు.. కాకి జాతికి చెందిన కోడి పుంజులు బరిలో నిలిపితే.. విషయం తథ్యమని పేర్కొంటున్నారు. అలాగే చివరి రోజు.. కనుమ పండగ నాడ ఎర్ర కాకి డేగలు బరిలో నిలిపే మాత్రం తమ సత్తా చాటుతాయని కుక్కుట శాస్త్రాన్ని అవపోసన పట్టిన వారు వివరిస్తున్నారు.

### యజమాని పేరులోని..

అలాగే ఈ శాస్త్రం ప్రకారం.. యజమాని పేరులోని తొలి అక్షరాన్ని పరిగణలోకి తీసుకొని లెక్కిస్తారు. ఆ క్రమంలో వారి నక్షత్రాలను పరిగణలోని తీసుకొంటారు. అలాగే ఏ దిశలో నుంచి కోడిని బరిలో దింపితే.. యజమాని దశ తిరుగుతోందో కూడా ఈ కుక్కుట శాస్త్రం స్పష్టంగా వివరిస్తోందని వారు పేర్కొంటున్నారు. దీనిని పలువురు పక్కాగా అనుసరిస్తారని అంటున్నారు. ఇంకా



సోదాహరణగా అందరికి అర్థమయ్యేలా వివరించాలంటే మాత్రం ఆదివారం, శుక్రవారం అయితే.. ఉత్తర దిశ. అదే సోమ, శనివారాల్లో అయితే దక్షిణ దిశ. మంగళవారం అయితే తూర్పు దిశ.. అలాగే ఇక మిగిలిన బుధవారం, గురువారాల్లో అయితే.. పడమర దిశ నుంచి కోళ్లను బరిలోకి దింపుతారని కోడి పందాల నిర్వహణలో తల పండడమే కాకుండా.. కుక్కుట శాస్త్రాన్ని సైతం ఔపోసన పట్టిన వారు పక్కా దిశ, దశలతో సోదాహరణగా వివరిస్తున్నారు.

# ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

మొదటి పేజి తరువాయి

నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా సాంప్రదాయ వంటకాలను తయారు చేసి కార్యక్రమా నికి వచ్చిన ప్రజలకు రుచి చూపించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ ప్రస్తుత కాలంలో మన సంప్రదాయాలు కనుమరుగౌతున్న తరుణంలో మాన వతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యం లో సాంప్రదాయాలను గుర్తు చేస్తూ కార్యక్రమం నిర్వహిం చడం శుభపరిణామమన్నారు. ఆట, పాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాన వత సభ్యులు సామంతపూడి నాగేశ్వరరావు, శ్రీని వాసరావు, కల్లం సుబ్బారెడ్డి, యల మందారెడ్డి, శ్రావణి, తానికొండ వెంకట్రావు, మేడా నరసింహారావు తది తరులు పాల్గొన్నారు.

### పోలీసు స్టేషన్‌కు సంక్రాంతి శోభ

మార్కాపురం : స్థానిక పోలీసు స్టేషన్‌లు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి. భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని మార్కాపురం టౌన్, రూరల్ పోలీసు స్టేషన్‌లకు చెందిన మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డు సిబ్బంది రెండు స్టేషన్‌ల ముందు సాంప్రదాయబద్ధంగా కల్లాపి చల్లారు. సంక్రాంతిని ఆహ్వానిస్తూ పలు రకాల రంగులతోరంగవల్లులను కళాత్మకంగా తీర్చిదిద్దారు. గిద్దలూరు : పట్టణంలోని కుసుమ హరనాథ మందిరం ఆవరణలో నియోజకవర్గ దేవాలయాల కమిటీ, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి 4 బహుమతులతోపాటు పది మంది కన్సోలేషన్ బహు మతులు విజేతలకు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి అందజేశారు. ప్రథమ విజే తగా బెల్లం హిమబిందు, ద్వితీయ బహుమతి దుద్యాల వందన, తృతీయ బహుమతి తూర్పునాటి నరసమ్మ, నాల్గవ బహుమతి గాదంశెట్టి అంకితసాయి దక్కించు కున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చేరెడ్డి యర్రారెడ్డి, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్‌రెడ్డి, వేంకటేశ్వరస్వామి దేవస్థాన అధ్యక్షులు వీరయ్య, వివిధ వర్గాల ప్రతినిధులు కిరణ్, బాలు, నాగేశ్వరరావు, నరసింహారావు, దాతలు పాల్గొన్నారు.




# పతంగుల జాతర.. ఆ కైట్స్‌కు భళే గిరాకీ

మొదటి పేజి తరువాయి

ఎక్కడ చూసినా రంగు రంగుల కైట్స్ చూపరులను కనువిందు చేస్తుంటాయి. ఆకాశం రంగుల మయం అయిందా అన్నట్లుగా గాలిలో పతంగులు ఎగురుతూ కనిపిస్తుంటాయి. బిల్డింగ్‌పైకి ఎక్కి యువత కైట్స్‌ను ఎగురవేస్తుంటారు. మార్కెట్‌లో దొరికే వివిధ రకాల గాలిపటాలను తీసుకువచ్చి పోటాపోటాగా పతంగులు ఎగురవేస్తుంటారు యువత. గట్టి గట్టిగా కేకలు పెడుతూ ఎంజాయ్ చేస్తుంటారు. వీరి సందడితో పాటు డీజే మోత మోగుతుంది. ఎక్కడికక్కడ భవనాలపై డీజే సౌండ్లతో.. యువత కేకలతో దద్దరిల్లి పోతుంది. సూర్యోదయం అవ్వగానే పరుగున వెళ్లే యువత సాయంత్రానికి గాని ఇంటికి చేరుకోరు. అంతగా సందడి చేస్తారు. ఆడిపాడి ఎంజాయ్ చేస్తుంటారు. ఇప్పుడు మార్కెట్లోకి కొత్తకొత్త పతంగులు అందుబాటులోకి వచ్చాయి. హీరోల ఫోటోలు, అలాగే చిన్న పిల్లలు ఇష్టపడే కార్టూన్ ఫోటోలతోనూ పతంగులు మార్కెట్లోకి వచ్చాయి. పెద్ద మొత్తంలో పతంగులతో మార్కెట్లోనూ సందడి నెలకొంది.

### పతంగులకు ఫేమస్ ప్లేస్...

హైదరాబాద్‌లో అనేక ప్రాంతాల్లో పతంగులను అమ్ముతుంటారు. అయితే పతంగుల అమ్మకానికి పెట్టింది పేరుగా చార్మినార్ వద్ద ఉండే గుల్జార్ హౌజ్ నిలిచింది. ఇక్కడ ఎన్నో వేల రకాల పంతగులు అందుబాటులో ఉంటాయి. గుల్జార్ హౌజ్‌తో పాటు మూసాబౌలి, బేగంబజార్, దూల్ పేట్, లాల్ దర్వాజా తదితర ప్రాంతాల్లో గాలిపటాలను అమ్ముతుంటారు. ఒక్కప్పుడు గుండుబాగు స్థావరంగా నిలిచిన దూల్‌పేట్‌లో ఇప్పుడు పతంగుల అమ్మకాలు జరుగుతున్నాయి. చెడు వ్యాపారన్ని పక్కన పెట్టేసి మరీ పతంగుల తయారీనే వ్యాపారంగా పెట్టుకున్నారు అక్కడి స్థానికులు. అయితే ఈ వ్యాపారంలో ఆశించిన స్థాయిలో ఆదాయం రాదని అక్కడి వ్యాపారులు చెబుతున్నారు. అయినప్పటికీ పతంగుల తయారీకి వెనక్కి తగ్గేదే లేదన్నది వారి మాట. సంక్రాంతిని పురస్కరించుకున్న రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తయారైన వివిధ రకాల కైట్స్ కూడా హైదరాబాద్‌కు చేరుకున్నారు. దీంతో ఆయా మార్కెట్లలో పతంగుల జోరు కొనసాగుతోంది.



### లోకల్ మాంజానే బెస్ట్...

మరోవైపు ఎంతో ప్రమాదకరమైన చైనా మాంజాను ప్రభుత్వం బ్యాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో లోకల్ మాంజాకు భారీగా డిమాండ్ పెరిగింది. నగరంలోని మంగళహట్ ఏరియాలో చాలా మంది లోకల్ మాంజాను తయారుచేస్తుంటారు. లోకల్ మాంజాతో పాటు బరేలీ, కృష్ణ, గన్, సిక్స్ కాట్, 12 కాట్, నైన్ కాట్ అంటూ పలు రకాలు మాంజాలను వారు తయారు చేస్తారు. ఇప్పుడు లోకల్ మాంజాకే గిరాకీ ఎక్కువగా ఉందని వ్యాపారులు సైతం చెబుతున్నారు. చైనా మాంజాతో ప్రమాదం ఉందని.. లోకల్ మాంజానే ఉపయోగించి.. సేఫ్‌గా పతంగులను ఎగురవేయాలని పలువురు చెబుతున్న మాట.

### ఆ పతంగులకే గిరాకీ

ప్రస్తుతం మార్కెట్‌లో బంగారం, వెండి పూతలతో చేసే పతంగులకు భలే గిరాకీ ఉంది. మామూలుగా పేపర్, మెటల్, ప్లాస్టిక్ వంటి ఐటెమ్స్‌తో పతంగులను తయారు చేయడం కామన్. అయితే బంగారం, వెండి పూతలతో చేసిన పతంగులు మార్కెట్లో తెగ సందడి చేస్తున్నాయి. వీటి ధరకు కూడా చాలా కాస్టిలీనే అని చెప్పుకోవాలి. గ్రామ్ గోల్డ్ కోటెట్ గిఫ్ట్ ప్యాక్‌కు ధర రూ.200 నుంచి రూ. 500 వరకు ఉండగా.. సిల్వర్ ప్యాక్ ధర రూ.850 వరకు అమ్ముతున్నారు. ఇక ఈ రెండింతో పాటు జర్మన్ సిల్వర్, మెటల్ రైట్, సిల్వర్ చక్కి, సీసం ఫుడ్, జైపూర్ మీనా ఆర్ట్ వర్క్ తో కూడిన గిఫ్ట్ ప్యాక్స్‌కు మార్కెట్లోకి వచ్చాయి. జనం కూడా వీటిని కొనేందుకు ఎగబడుతున్న పరిస్థితి.

### ఎంజాయే కాదు.. జాగ్రత్త కూడా ముఖ్యమే..

కైట్స్ ఎగురవేస్తూ ఎంజాయ్ చేయడమే కాదు.. అజాగ్రత్తగా ఉంటే ప్రమాదం భారిన కూడా పడే అవకాశం ఉటుంది. పతంగులు ఎగురవేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవడం బెటర్. పతంగుల కోసం ఉపయోగించే మాంజాను పట్టుకునే ముందు చేతి వేళ్లకు టేప్ చుట్టుకోవడం మరిచిపోవద్దు. దీని వల్ల పతంగులు ఎగురవేసేటప్పుడు మాంజా వల్ల చేతి వేళ్లకు ప్రమాదం జరుగకుండా ఉంటుంది. గమనిక: పతంగులు ఎగురవేసే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రహరీ గోడ ఉండే బిల్డింగ్‌లను ఎంచుకోవాలి. అలాగే కరెంట్ తీగల విషయంలో కూడా అలర్ట్‌గా ఉండండి.. పండుగను ఎంజాయ్ చేయండి.

## సంపాదకీయం

# పుస్తకం చూసి నాలిక కరుచుకున్నాను!

తల్లావజల పతంజలిశాస్త్రి

చేరాతలు సంచలనం కలిగిస్తున్నప్పుడు మిత్రులు చేకూరి రామారావు గారు, స్నేహభావంతో అనుకుంటాను 'గుండె గోదావరి' మీద ఒక వారం రాశారు. తరవాత ఎప్పుడో ఒకాయన అందులో కొన్ని కవితలను ఇంగ్లీషులోకి అనువదించారు. నాకు నచ్చక ముందుకి వెళ్లనివ్వలేదు. నాకు అప్పటికే నా పుస్తకం మీద ఆసక్తి పోయింది. కొంచె అటూ ఇటూగా నా కవితల పుస్తకం బారిస్టరు పార్వతీశం టోపీలా తయారైంది. నిజానికి నేను అచ్చులో చూసుకున్న నా మొదటి పుస్తకం ఒక నాటిక. 197380 మధ్య లెక్కలేనన్ని ప్రదర్శనలు, పురస్కారాల తరువాత జాతీయ నాటకంగా 14 భాషల్లో ఆకాశవాణిలో లెక్కలేనన్నిసార్లు ప్రసారం అయింది. నా బాల్యమిత్రుడు, నటుడు వి.ఎస్. రామేశ్వరరావు కథ చెప్పగా, కూర్పు చేసి నాటకీకరించాను. అది టీవీ నాటకం అయిన తరువాత ఎవరో సినిమాగా తీశారు. నేను చూడలేదు. నాకు ఇప్పటికీ ఆ నాటిక చేసిన హడావుడి అర్థం కాలేదు. వచన రచయితలు చాలామందికి కవిత్వం అంటే ఇష్టం. 1963 ప్రాంతంలో నేను 'గాలిబ్ గీతాల' కిక్కులో కొన్ని డజన్లు రాశాను. కానీ అప్పుడే నా కవిత ఏదో ఒక పత్రికలో వచ్చింది. 1971 నుంచీ చాలా కవిత్వం రాశాను. నేను కవిని కాదనే గ్రహింపు ఉండేది అప్పటికే. ఇప్పటికీ కథలు రాస్తున్నప్పుడు మధ్యలో, మార్జిన్లో గిలుకుతుంటాను. 2015లో అనుకుంటాను ఉగాది కవి సమ్మేళనానికి నన్ను ఆహ్వానించ డానికి ప్రభుత్వ అధికారి ఒకాయన ప్రయత్నించాడు. ధన్యవాదాలు చెప్పి నేను కవిని కాదు గనక రాలేనని చెప్పుకున్నాను. ఆయన సంతోషించి "పది నిముషాల కవిత్వం చదవ డానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారుల చేత ఒత్తిడి చేయిస్తారు" అన్నాడు. 1990లో 'గుండె గోదావరి' పేరుతో నా కవితా సంకలనం అచ్చయింది. అవన్నీ అంతకుముందు ఎప్పుడో రాసుకున్నవి. ఆ కాయితాలు దొరికిన ప్పుడు ఒక పుస్తకంలో తిరగ రాసుకు న్నాను. అప్పట్లోనే 'మూగిదాని మానభంగం' అని వలసల మీద దీర్ఘ కవిత రాశాను. ఆ రోజుల్లో నెలలో సగం పైగా హైదరాబాద్‌లో ఉండేవాడ్ని. ప్రసాద్ అనే బేంక్ మిత్రుడు ఒకసారి కవితల పుస్తకం చూసి "గురు గారూ, పుస్తకంగా వెయ్యండి సార్," అన్నాడు. ఆ విషబీజం వేరూని నాలుగైదు రోజుల తరవాత అచ్చుకి పంపించాను. అందులో అక్షర దోషాలు వగైరాలున్నాయి. తరువాత దిద్దుబాట్లు చేసుకోవచ్చనుకున్నాను. నేను హైదరాబాద్‌కు వచ్చేశాను. అప్పటికి సుల్తాన్‌పూర్ పారిశ్రామిక కాలుష్య సమస్యలో పీకల దాకా మునిగి ఉన్నాం. ఢిల్లీ వెళ్లి వేసే పనిలో ఉన్నాం. పుస్తకం తయారైందని తెలిసింది. మోహన్‌గారిని కలిసినప్పుడు ముఖచిత్రం గీసి ఇమ్మని అడిగేను. అతను నాలుగైదు రోజుల్లో బొమ్మ గీసి నేనుండే బంజారాహిల్స్‌కి శివాజీతో సహా తీసుకొచ్చాడు. పుస్తకం అచ్చుకాకముందు తీసుకోవలసిన జాగ్రత్తలలో ఒక్కటి కూడా పట్టించుకోలేదు, ఎందుకో తెలీదు. అచ్చు అయిన దగ్గర్నుంచీ సుల్తాన్‌పూరు గొడవల్లో మునిగిపోయాను. రాజమండ్రి వచ్చి పుస్తకం చూశాను. లోపల కొన్ని చదివి నాలిక బలంగా కరుచుకున్నాను. తెలుగు యూనివర్సిటీలో సాహిత్య సభలు జరిగేయి. మా అందరికీ మంచి కాలక్షేపంగా ఉండేది. పుస్తకం సభల సందర్భంగా ఆవిష్కరించాలనుకున్నాం. ఆచార్య జీవీ సుబ్రహ్మణ్యం గారు ప్రసంగించారు. మిత్రులు రామబ్రహ్మంగారు నడిపించారు. చాలామంది వచ్చేరు. యూనివర్సిటీ పని మీద వచ్చి సభని అలంకరించారు. చేరాతలు సంచలనం కలిగిస్తున్నప్పుడు మిత్రులు చేకూరి రామారావు గారు, స్నేహభావంతో అనుకుంటాను, 'గుండె గోదావరి' మీద ఒక వారం రాశారు. తరవాత ఎప్పుడో ఒకాయన అందులో కొన్ని కవితలను ఇంగ్లీషులోకి అనువదించారు. నాకు నచ్చక ముందుకి వెళ్లనివ్వలేదు. నాకు అప్పటికే నా పుస్తకం మీద ఆసక్తి పోయింది. మరుసటి ఏడాది 'వడ్ల చిలకలు' కథా సంపుటి వేశాను. కొంచె అటూ ఇటూగా నా కవితల పుస్తకం బారిస్టరు పార్వతీశం టోపీలా తయారైంది.

# భోగి పండగ రోజు ఇలా



సంక్రాంతి పండగను దక్షిణ భారత దేశంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారు. ఈ పండగను భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమగా వరుసగా నాలుగు రోజుల పాటు జరుపుకొంటాము. మరి ముఖ్యంగా తెలుగు లోగిళల్లో ఈ పండగను పెద్ద పండగగా అభివర్ణిస్తారు. వాటిలో మొదటిగా వచ్చే పండగ.. భోగి. ఈ పండగ రోజు ఇంద్రుడు, వరుణుడిని ముఖ్యంగా పూజిస్తారు. ఇక దక్షిణాయన కాలంలో భూమికి సూర్యుడు దూరంగా ఉంటాడు. దీంతో ఉష్ణోగ్రతలు తగ్గడంతో.. చలి తీవ్రత పెరుగుతోంది. దాంతో చలి వాతావరణాన్ని తట్టుకోవడానికి.. ఈ బాధల నుంచి తప్పించుకోవడానికి దక్షిణాయనంలో పడిన కష్టాలు, బాధలను తట్టుకోవడానికి.. రానున్న ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలు కలగాలని ఈ భోగి రోజు మంటలు వేస్తారు. భోగి మంటల్లో పిడకలు వేస్తారు. అలాగే మామిడితోపాటు పలు ఔషధ చెట్ల కలపను సైతం మంటల్లో వేస్తారు. ఆవు నెయ్యితోపాటు ఆవు పిడకలు వేసి భోగి రోజు మంటలు వేస్తే.. శక్తివంతమైన గాలి వీస్తుందని పెద్దలు నమ్ముతారు. అలాగే అగ్ని దేవుడిని ఆరాధించడం.. వాయు దేవుడిని గౌరవించడం ఈ రోజునే జరుగుతోందని ప్రజలు విశ్వసిస్తారు. ఈ భోగి పండగ రోజే.. చిన్న పిల్లలకు భోగి పండ్లు పోస్తారు. అదే విధంగా చాలా మంది ఇళ్లలో బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తారు. భోగి పండగ రోజు.. సాయంత్రం వేళ.. ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### భోగి మంటల వెనుక కథే..

శాస్త్ర పురాణాల ప్రకారం.. ఒకానొక సమయంలో రురువు అనే రాక్షసుడు ఉండే వాడు. అతడు బ్రహ్మదేవుడి గురించి ఘోర తపస్సు చేశాడు. ఆతడి తపస్సుకు మెచ్చి బ్రహ్మదేవుడు ప్రత్యక్షమయ్యాడు. ఏ వరం కావాలో కోరుకోమని రాక్షసుడు రురువుని కోరాడు. తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని అడిగాడు. అందుకు బ్రహ్మదేవుడు ఒప్పుకోలేదు. దీంతో ఎవరైనా సరే 30 రోజుల పాటు గొబ్బెమ్మలు ఇంటి ముందు పెట్టి, అవి ఎండిపోయిన తర్వాత మంటల్లో వేసి ఆ మంటల్లో తనని తోస్తేనే మరణించేలా వరమివ్వమని బ్రహ్మదేవుడిని రురువు కోరతాడు. మిగతా సమయాల్లో మరణించకుండా బ్రహ్మదేవుడి నుంచి వరం పొందుతాడు. అనంతరం దేవతలను రురువు పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. ఈ నేపథ్యంలో ధనుర్మాసంలో దేవతలంతా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి.. ఆ తర్వాత వాటిని కుప్పగా పోసి.. మంట పెడతారు. అందులోకి రురువును తోసేస్తారు. రాక్షసుడి చనిపోవడంతో.. అందుకు సంకేతంగా భోగి రోజు భోగి మంటలు వేసుకోవడం అనవాయితీగా వస్తోంది.

### సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు వార్నింగ్

### రురువు అంటే..

అంతేకాదు.. రురువు అంటే సూక్ష్మక్రిమి అని అర్థం. చలికాలం వాతావరణంలో సూక్ష్మక్రిములన్నీ తొలగి పోవడానికి భోగి మంటలు వేస్తారు. అంతేకాదు.. మనలోని చెడు గుణాలన్నీ ఆ భోగి మంటల్లో కాల్చేయాలనే సంకేతాన్ని సైతం పెద్దలు సూచిస్తారు.

ప్రయాణికులకు మళ్లీ గుడ్ న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే

### ఇలా చేస్తే గ్రహ దోషాలు..

భోగి రోజు.. పిల్లలు, పెద్దలందరూ వేకువజామునే లేచి ఎంతో ఉత్సాహంగా భోగి మంటలను వేస్తారు. వాటిలో ఇంట్లో పాత సామాన్లు, అలాగే ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను సైతం వేస్తారు. అయితే భోగి మంటల పక్కన ఒక బిందెడు నీళ్లను ఉంచాలని.. ఆ నీళు వేడెక్కిన తర్వాత ఆ నీటిని బకెట్లో కొన్నింటిని పోసుకోని స్నానం చేయడం ద్వారా గ్రహ దోషాలు సైతం తొలగిపోతాయని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు.

### వేరే వారికి పుట్టిన బిడ్డ.. తన బిడ్డగా చెప్పుకొంటుంది

### జాతక దోషాలు తొలగాలంటే..

అలాగే జాతకంలోని పలు దోషాలు తొలగాలంటే.. గొప్ప పరిహారం సైతం ఉందని వారు పేర్కొంటున్నారు. ఒక ఎర్రటి వస్త్రంలో కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు వేసి మూట కట్టాలి. దానితో భోగి మంటల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేయాలి. ఆపై మూటను మంటలో వేయాలి. ఇలా చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోతాయని.. ఆ వెంటనే అదృష్టం కలిసివస్తుందని శాస్త్ర పండితులు చెబుతున్నారు. ఈ చిన్న పరిహారం పాటించడం వల్ల సంవత్సర పాటు కుటుంబమంతా సంతోషంగా ఉంటుందని.. ఆర్థిక సమస్యలు సైతం ఉండవని వారు స్పష్టం చేస్తున్నారు.

### నారా వారి పల్లెకు సీఎం చంద్రబాబు.. అయితే బూడిదతో ఇలా చేస్తే..


అదే విధంగా భోగి మంటల అనంతరం.. ఆ బూడిదను నుదుటి మీద బొట్టు, హృదయం, చేతుల మీద రాసుకోవాలని వారు సూచిస్తున్నారు. అలా అగ్ని దేవుడి నుంచి సిరిసంపదలు రావాలని 'శ్రీయమిచ్ఛేత్? హుతాసనాత్?' అనే మంత్రాన్ని 11 సార్లు కూర్చొని జపించాలని వివరిస్తున్నారు. శ్రీయము అంటే సంపద, హుతాసనాడు అంటే అగ్ని దేవుడు.. ఇలా చేయడం వల్ల అగ్ని దేవుడు సిరిసంపదలను అందిస్తాడని చెబుతున్నారు.

# స్వచ్ఛ ఎనర్జీ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: సీఎం

- 1995-96లో మేమే దీపం కనెక్షన్లు ఇచ్చాం
- నేడు దీపం-2 కింద ఏటా 3 ఉచిత సిలిండర్లు
- గోదావరి బేసిన్‌లో గ్యాస్‌ను రాష్ట్రంలో ఉపయోగించుకునేందుకు సహకారం
- ఈ రంగంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం
- పన్నులు 24 శాతానికి పెంపు
- దీంతో వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయిన కంపెనీలు
- మేమొచ్చాక పన్నులను 5 శాతానికి తగ్గించాం
- పెట్టుబడిదారులకు స్నేహపూర్వక వాతావరణం

సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాలి: బాబు తిరుచానూరులో పైపులైను ద్వారా వంట గ్యాస్ సరఫరా ప్రారంభం పెట్టుబడిదారులకు రాష్ట్రంలో మంచి స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుస్తాం. పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావాలి. మన గోదావరి బేసిన్‌లో 40 శాతం సహజ వాయువు ఉత్పత్తి జరుగుతోంది. దీనిని రాష్ట్రంలో ఉపయోగించుకునేందుకు పూర్తి సహకారం అందిస్తాం.

**- సీఎం చంద్రబాబు**



తిరుపతి, : కాలుష్య రహిత ఇంధన వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రాన్ని గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం తిరుపతిలోని హొటల్ తాజ్‌లో ఏజీ అండ్ పీ ప్రథమ్-థింక్ గ్యాస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి?థిగా పాల్గొన్నారు. ఇంధన రంగంలో దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు సంస్థల్లో ఒకటైన ఏజీ అండ్ పీ సంస్థ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తుండడాన్ని అభినందించారు. తిరుపతి నుంచి నూతన సీఎన్‌జీ, పీఎన్‌జీ ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫ్యుయెల్ ఎనర్జీలో మార్పులు వస్తున్నాయని చెప్పారు. ఒకప్పుడు కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే వాళ్లమని, ఉమ్మడి రాష్ట్రంలో 1995-96 నడుమ ఎల్పీజీ కనెక్షన్లు (దీపం) మంజూరు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికీ దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. తాజాగా స్వచ్ఛమైన, సురక్షితమైన సహజ వాయువుతో కూడిన సీఎన్‌జీని పైపులైను ద్వారా ఇంటింటికీ సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. '2014-19 నడుమ రాష్ట్రంలో రూ.11,120 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు, 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరుకు మా ప్రభుత్వమే భాగ్యనగర్ గ్యాస్, గోదావరి గ్యాస్, మేఘా గ్యాస్, ఐవోసీ, ఏజీ అండ్ పీ కంపెనీలకు అనుమతి ఇచ్చింది. అప్పట్లో నేను ముఖ్యమంత్రిగా నాచురల్ గ్యాస్ ట్యాక్సేషన్ 8 శాతం ప్రకటించగా.. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. పైగా పన్నులను 24 శాతానికి పెంచేయడంతో ఈ సంస్థలు రాష్ట్రంలో తమ కార్యకలాపాలను నిలిపివేసి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాయి. ఇప్పుడు మా ప్రభుత్వం ఈ పన్నులను తిరిగి 5 శాతానికి తగ్గించింది. కొన్ని నెలల కిందట శ్రీసిటీలో గ్యాస్ ఇన్‌ఫ్రా యూనిట్ ప్రారంభించాం. గత ఐదు నెలల్లో ఆ కంపెనీ 51 సంస్థలతో సంబంధాలు ఏర్పరచుకుని వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని తెలిపారు. ఇటీవల ప్రధాని మోదీ విశాఖలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో భాగంగా ఎన్‌టీపీసీ, జెన్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును రూ.1.80 లక్షల కోట్లతో ప్రారంభించిన సంగతిని సీఎం గుర్తు చేశారు. రిలయన్స్ సంస్థ బయో ఫ్యుయెల్‌ను రూ.60 వేల కోట్ల పెట్టుబడితో 500 ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రీన్ కో ద్వారా సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ వంటి వాటిపైన, అలాగే కాకినాడ పోర్టులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుపైన రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఏజీ అండ్ పీ కంపెనీ రానున్న ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో పది వేల మందికి ఉపాధి అందించేందుకు కృషి చేస్తోందని, ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. తర్వాత హొటల్ తాజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం సీఎన్‌జీ ఆధారిత వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్త సేకరణ కోసం సీఎన్‌జీ వాణిజ్య వాహనాలను తిరుపతి మున్సిపల్ కమిషనర్‌కు అప్పగించారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్కును, సీఎన్‌జీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను, చిత్తూరులో ఏజీ అండ్ పి ప్ర?థమ్ థింక్ గ్యాస్ సీఎన్‌జీ మదర్ స్టేషన్‌ను ప్రారంభించి.. నెల్లూరులో ఎస్‌సీఎన్‌జీ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఏజీ అండ్ పీ కంపెనీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన జపాన్ ప్రతినిధులతో కూడా ఆయన సమావేశమయ్యారు.

### తిరుచానూరులో పైపులైను ద్వారా వంట గ్యాస్

ముఖ్యమంత్రి ఆదివారం సాయంత్రం తిరుచానూరులో ఏజీ అండ్ పీ కంపెనీ పైపులైన్ ద్వారా వంట గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఆయన విమానాశ్రయం నుంచి తిరుచానూరు పాత రేణిగుంట రోడ్డులో బనియన్ ఫ్యాక్టరీ సమీపంలో శరవణ, లీలావతి దంపతుల ఇంటికి వెళ్లారు. ఇంట్లో పైప్డ్ నాచురల్ గ్యాస్ సరఫరాను స్విచాన్ చేసి ప్రారంభించారు. స్వయంగా స్టవ్ వెలిగించి పాలు కాచి టీ తయారు చేశారు. తన చేతులతోనే ఆ దంపతులకు, అలాగే మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి, కలెక్టర్ వెంకటేశ్వర్‌కు, ఎమ్మెల్యే పులివర్తి నానికి అందించారు. ఆ కుటుంబీకులతో కొంతసేపు ముచ్చటించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శరవణ కుటుంబం సొంత ఇల్లు కట్టుకోవడానికి రూ.4 లక్షలు, పాడియావుల కొనుగోలుకు మరో రూ.2 లక్షలు.. మొత్తం రూ.6 లక్షల ఆర్థిక సాయాన్ని తక్షణం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. సాక్షాత్తూ సీఎం తమ ఇంటికి వచ్చి స్వయంగా టీ కాచి అందించడం, తమతో కూర్చుని సమస్యలు అడిగి తెలుసుకోవడం, రూ.6 లక్షల తక్షణ ఆర్థిక సాయం ప్రకటించడంతో తమకు సంక్రాంతి ఒకరోజు ముందుగానే వచ్చిందంటూ ఆ కుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది.

# కాయ్.. రాజా కాయ్!

తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతి. పిల్లాపాపల సందళ్ల నుంచి యువతుల రంగవల్లుల వరకు సంక్రాంతి శోభ ద్విగుణీకృతం!! అంతేనా.. కోడిపందేలు, పేకాట, గుండాటలతో పందెం రాయుళ్ల చేసే సందడి మరో లెవెల్. వెరసి భోగి నుంచి కనుమ వరకు మూడు రోజుల పాటు పల్లెల్లో 'కాయ్.. రాజా కాయ్'!!

కోడి పందేలకు బరులు సిద్ధం
పేకాట, గుండాటలు కూడా
కోస్తా పల్లెల్లో సంక్రాంతి కోలాహలం
పల్లెలు దాటి పట్టణాలకు పందేలు
విజయవాడ నగరానికి చేరిన సంస్కృతి
గెలిచిన వారికి భారీ కానుకలు కూడా
బుల్లెట్లు, జీపుల వంటి వాహనాలు
తెలంగాణ సహా పలు రాష్ట్రాల నుంచి
నోట్ల కట్టలతో పందెంరాయుళ్లు సై

తెలుగు లోగిళ్లు సంక్రాంతి సొబగును సంతరించుకున్నాయి. సోమవారం భోగితో ప్రారంభమయ్యే మూడు రోజుల అతి పెద్ద పండుగ అందరినీ మురిపించనుంది. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు పెట్టపీట వేస్తూ పల్లెల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటనున్నాయి. ఇదే సమయంలో సంక్రాంతి సంబరాల్లో భాగమైన కోడి పందేలు కూడా భారీ ఎత్తున జరగనున్నాయి. వీటితోపాటు గుండాట, లోన బయట, పేకాటలు కూడా పందెంరాయుళ్లను ఖుషీ చేయనున్నాయి. మందు-విందు-చిందు వంటి ప్రత్యేక ఏర్పాట్లతో కోస్తా సహా పలు జిల్లాల్లో కోడి పందేల బరులు ఈ దఫా భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. చిత్రం ఏంటంటే.. ఈ 'సంస్కృతి'లో తరతమ భేదాలు కానీ, రాజకీయ విభేదాలు కానీ లేకుండా అందరూ చేతులు కలపడమే!!

ఉమ్మడి కృష్ణాలో..

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అంపాపురం బరిని రూ.3 కోట్లకు ఓ పార్టీ నాయకులు కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ఇక్కడ కోడిపందేలతో పాటు పేకాట, గుండాట, కోత ముక్కాట, లోనబయట నిర్వహణకు రంగం సిద్ధం చేశారు. మద్యం విక్రయాలకు ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ జిల్లాలోని అంబాపురం, జక్కంపూడిలోని పాములకాల్వ ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేయడానికి ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు సిద్ధమయ్యారు. తెలంగాణకు సరిహద్దు గ్రామాలుగా ఉన్న గరికిపాడు, బూదవాడ, తొర్రగుంటపాలెం, తిరుమలగిరి, జగ్గయ్యపేటలో బరులు సిద్ధం చేశారు. పెనుగంచిప్రోలు, కంచికచర్లలో హైటెక్ జూదం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. విజయవాడ నడిబొడ్డున ఉండే రామవరప్పాడులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉండే ఖరీదైన గేటెడ్ కమ్యూనిటీ చెంతనే ఓ ప్రజాప్రతినిధి అనుచరులు కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. విజయవాడలోని పటమటలంకలో భోగి నుంచి కనుమ వరకు పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ వేళ బాపట్ల జిల్లాలో ఏర్పాటు చేసిన బరుల్లో కోళ్లు కాళ్లు దువ్వుతున్నాయి. మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నారు. కోడి పందేలు ఒక రోజు ముందే అంటే ఆదివారమే ప్రారంభమయ్యాయి. ఇక, పేకాట మాత్రం గడచిన రెండు రోజుల నుంచి రేపల్లె, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల పరిధిలో జోరుగా సాగుతోంది. రేపల్లె శివారులోని ఉప్పూడి పరిధిలో రాత్రి 7 గంటల నుంచి మొదలై తెల్లవారే వరకు పేకాట కొనసాగుతోంది.

లాడ్జిలన్నీ ఫుల్..

తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన పందెం రాయుళ్లు బాపట్లలో తిష్ట వేశారు. రెండు రోజుల క్రితమే తీర ప్రాంత గ్రామాలకు వచ్చిన వాళ్లు కొంతమంది గుంటూరులోని లాడ్జిల్లో, మరికొంత మంది రేపల్లెలో బస చేశారు. ఒక్కో ఆటకు 5 లక్షల నుంచి పది లక్షల వరకు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

పశ్చిమలో జోష్

పశ్చిమగోదావరిలో సంక్రాంతి జోష్ అంబరాన్ని తాకుతోంది. ఎన్నడూ లేనివిధంగా ఈసారి పల్లెలకు కుటుంబ సమేతంగా ఇతర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు విచ్చేశారు. సంక్రాంతి అంటే పశ్చిమలో సంప్రదాయ కోడి పందేలకు నెలవు. నేతలతో సహా సామాన్య ప్రజల వరకు పందేల కోసం తహతహలాడుతుంటారు. భీమవరం మండలం దేగానగర్, పెదఅమిరం, సీసలి గ్రామాల్లో పెద్ద బరులు ఏర్పాటు చేశారు. బుల్లితెర నటులు పశ్చిమబాట పడుతున్నారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే దా దాపు 300కి పైగా బ రులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని హొటళ్లు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, రాయలసీమ వాసులతో నిండిపోయాయి. వసతుల కోసం ఎన్నడూ లేని డి మాండ్ ఏర్పడింది.

### హెచ్చరికలు 'కామన్'

ఒకవైపు పందెం రాయుళ్లు కోడిపందేలు, పేకాట, గుండాట వంటి వాటిలో బిజీగా ఉంటే.. పోలీసులు మాత్రం హెచ్చరికలు చేస్తున్నారు. కోడి పందేలు, పేకాట, గుండాటలు జరిపితే చర్యలు తప్పవని అన్ని జిల్లాల అధికారులు చెబుతున్నారు. కానీ, పందెం రాయుళ్లు ఈ హెచ్చరికలను తేలికగా తీసుకోవడం గమనార్హం.

### విలువైన కానుకలు

కోడి పందేల బరుల వద్ద ఎన్‌ఫీల్డ్ వాహనాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. బాపట్ల జిల్లా కొల్లూరు, జంపని కోడి పందాల బరుల వద్ద నిర్వాహకులు ప్రతిపాదించిన పందేలు నెగ్గిన వారికి ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు బహుమతులుగా ఇవ్వనున్నారు. గత ఏడాది కొల్లూరు మండలం పెసర్లంక వద్ద ఏర్పాటు చేసిన కోడి పందాల బరిలో రెండు ఎన్‌ఫీల్డ్ వాహనాలను నిర్వాహకులు.. ఒక్కొక్క కోడి పుంజు ఐదు పందాలు గెలిచిన వారికి బహుమతిగా అందజేశారు.

# తులసి రెడ్డిని కలిసిన శైలజా నాథ్.



వేంపల్లి : మాజీ ఏపీసీసీ అధ్యక్షులు,మాజీ మంత్రి వర్యులు సాకే శైలజానాథ్ ఆదివారం వేంపల్లి లో మాజీ రాజ్య సభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు అనంతపురం నుంచి కడప మీదుగా నెల్లూరుకు పోతూ మార్గమధ్యం లో శైలజానాథ్ తులసి రెడ్డిని కలిశారు తులసి రెడ్డి శైలజానాథ్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ధ్రువకుమార్ రెడ్డి,రామకృష్ణ, ఉత్తన్న,అనిల్ కుమార్ రెడ్డి,బద్రీనాథ్ నాగరాజు,మహబూబ్ బాషా,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



వేంపల్లె : వేంపల్లె నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు (సోమవారం) శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో భక్తుల సహకారంతో 13న భోగి రోజున సాయంత్రం 4 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్లపైకి మురుగునీరు రాకుండా చూడాలి



వేంపల్లె : వేంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సిమెంటు రోడ్లపైకి మురుగునీరు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఆదివారం స్థానిక ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణి గోపాల్ రెడ్డి లతో కలిసి ప్రజలు సిమెంట్ రోడ్లపై పారుతున్న మురుగు నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ రోజు ఇలా మురుగునీరు రోడ్లపై పారుతుంటే ఏలా తొక్కుకుంటూ ఇళ్లలోకి వెళ్లాలా అని ప్రశ్నించారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారాలు తీయక పోవడంతో అవి పేరుకు పోయి మురుగు నీరంతా రోడ్లపైకి వస్తుందని అన్నారు.మురుగునీరు రోడ్లపైకి రావడంతో దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు. అసలే గత వారం రోజులుగా వాతావరణం లో మార్పులు చోటు చేసుకోవడంతో వృద్ధులు, చిన్నపిల్లలు జ్వరాలు, దగ్గు, జలుబులతో అల్లాడుతున్నారని దీనికి తోడు మురుగు నీరు అంతా రోడ్లపై ప్రవహించడంతో మరింత అనారోగ్య పాలవుతామని తెలిపారు.పంచాయతీ కార్యాలయంలో చాలాసార్లు ఫిర్యాదు చేసిన పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా వీధుల్లోని రోజువారి చెత్తా చెదారాలు కూడా సక్రమంగా తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. వేంపల్లి పంచాయతీ పరిధిలో అన్ని వీధులు ఇదే పరిస్థితి ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు ఆయనా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# స్వామి వివేకానంద ఆశయాలతో యువత ముందుకు సాగాలి



వేంపల్లె : స్వామి వివేకానంద ఆశయాలను గౌరవిస్తూ ప్రతి యువకుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని వేంపల్లె ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఉపాధ్యక్షుడు రాయవరం ద్వారకానాథ్ పేర్కొన్నారు.ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కార్యాలయంలో అవోపా ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన బోధనాలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది యువకులను ప్రేరేపించారన్నారు. భారతదేశ ఆధ్యాత్మికథ ఆధారిత సంస్కృతి మరియు బలమైన చరిత్రపై అతని ప్రసిద్ధి ప్రసంగం అమెరికన్ల మరియు మేధావి వర్గం నుండి ప్రశంసలు అందుకున్నారన్నారని తెలిపారు. ఆయనకు సైన్సు మరియు వేదాంతలలో అపారమైన జ్ఞానం తో పాటు మానవ జంతు జీవితం పట్ల సానుభూతి ఉండేదన్నారు. వివేకానంద ఏ విధమైన మూఢనమ్మకాలకు పూర్తి వ్యతిరేకుడిగా ఉండేవాడని తెలిపారు.అనంతరం శ్రీరామ్ రఘునాథ్ సహకరంతో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అవోపా,అవోపా మహిళా విభాగ్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి పరామర్శ



ఆత్మకూర్ : హనుమకొండ జిల్లా పరకాల నియోజక వర్గంలోని ఆత్మకూరు మండలం పెంచికలపెట, ఆత్మకూరు గ్రామాలలో ఇటీవల మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు జిల్లపెల్లి అచ్చాలు, బాషబోయిన రవి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన బిఆర్ఎస్ నాయకులు అచ్చాలు, రవి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువతే ఈ దేశానికి అవసరం - గాజుల నిరంజన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు

పరకాల **(కదిలించే వార్త) జనవరి 12:** దేశ ఖ్యాతిని నాలుగు దిశల చాటి చెప్పిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంతి లాల్. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, బిజెపి నాయకులు మార్తా బిక్షపతి, కుక్కల విజయకుమార్, మారేడుగొండ భాస్కరాచారి, సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మిడిదొడ్డి నరేష్, దుబాసి కృష్ణ ప్రసాద్, ఆర్ పి సంగీత, గునిగంటి రఘుపతి, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగరావు, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, బీరం రాజిరెడ్డి, సంఘ నరేష్, చంద్రిక అశోక్, పల్లెబోయిన భద్రయ్య, తాడిశెట్టి రజినీకాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ గా ఎన్నికైన వెంకటరమణకు అభినందనలు



చిలమత్తురు : ఈ రోజునా హిందూపురం టౌన్ వాల్మీకి సంఘం ప్రెసిడెంట్ గాపెద్దలు వెంకటరమణను నూతనంగా హిందూపురం వాల్మీకి సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా వాల్మీకి రిజర్వేషన్ సమితి అధ్యక్షుడు చిలమత్తూరు బోయ జయచంద్ర.వెంకట్రామప్ప,పూలమాలవేసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మరియు బోయ జయచంద్ర ఒక్క ప్రకటనలో మాట్లాడుతూ మన ఎస్టీ పోరాటం కోసం నిరంతరం పోరాడాలని కోరుతూ ఓ ప్రకటనలో తెలిపారు జై వాల్మీకి జై జై వాల్మీకి వాల్మీకి ఐక్యత వర్ధిల్లాలి

# రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద ప్రతీరోజూ "ఫేస్ వాష్ అండ్ గో "

## అన్నిరకాల వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిన పోలీసులు




అనంతపురం : జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు కూడేరు మండలం జల్లిపల్లి టోల్ గేట్ వద్ద పోలీసులు రోడ్డు ప్రమాదాల కట్టడి కోసం ప్రతీరోజూ ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించారు. కూడేరు యు.పి.ఎస్ సి.ఐ రాజు పర్యవేక్షణలో పోలీసులు జల్లిపల్లి టోల్ గేట్ వద్ద అర్ధరాత్రి నుండీ తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టోల్ గేట్ గుండా వెళ్తున్న వాహనాల డ్రైవర్లకు అర్ధరాత్రి దాటాక ఆపి ముఖం నీటితో కడిగించి జాగ్రత్తగా వెళ్లాలనీ సూచించి పంపారు. ఇలా.. తెల్లవారుజామున వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

## పల్లెనిద్ర కార్యక్రమాలలో ఆయా పోలీసులు

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో పోలీసుల పల్లెనిద్రలు

## గ్రామాల్లోని తాజా సమస్యలపై దృష్టి.పరిష్కారానికి కృషి



అనంతపురం : జిల్లా ఎస్పీ.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడి తాజా సమస్యలపై ఆరా తీశారు. సమస్యలు తీవ్రం కాకుండా ప్రారంభ దశలోనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన





చర్యలు తీసుకుంటామని. ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలు సైబర్ మోసాలు గురించి అవగాహన చేశారు. డిజిటల్ అరెస్టు, లోన్ యాప్ ఫ్రాడ్స్, ఏపికె ఫైల్స్ ఫ్రాడ్స్ , తదితర మోసాలు గురించి వివరించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మకూడదని.అపరిచితుల కాల్స్ మరియు లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.

# వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైనా సాకం నిలవర్దన్ రెడ్డి



పులివెందుల: వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి గా సాకం నిలవర్దన్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామానికి చెందిన సాకం నీలవర్ధన్ రెడ్డి వైసిపి లో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గతంలో వైసిపి సోషల్ మీడియా సింహాద్రిపురం మండల ఇన్చార్జిగా నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ గా ఉన్నారు.గతంలో 2019 ,2024 ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన నీలవర్ధన్ రెడ్డి. వైసిపి అధిష్టానం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి కి, నియోజవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డి కి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కి, సింహాద్రి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# యువత స్వామి వివేకానందుని ఆదర్శ మార్గంలో పయనించాలి

## ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి

## గెలుపు ఓటములను స్నేహ పూర్వకంగా స్వాగతించాలి ఎస్.సి.ఎస్.ఆర్



పులివెందుల : పులివెందుల పట్టణం లోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ లో స్వామి వివేకానంద జయంతి మరియు సంక్రాంతి సంబరాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్ర, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ల సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలోట్రాఫిక్ సీఐ హాజీ వల్లి,సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళులార్పించి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు.

# ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 10000 ఆర్థిక సాయం



పులివెందుల : పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు కల్లూరు ఆంజనేయులు రెడ్డి ఎక్స్ ఆర్మీ రామిరెడ్డిపల్లి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు .ఈ సందర్భంగా కల్లూరు ఆంజనేయులు రెడ్డి కి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి మరియు రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


# మినీ గోకులాలని ప్రారంభించిన హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ,



పులివెందుల : పులివెందుల మండలంలోని యర్రిపల్లె గ్రామంలో రెండు మినీ గోకులాలని హెచ్ఎల్సి చైర్మన్ శ్రీమారెడ్డి జోగిరెడ్డి , పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరు వెంకటరామిరెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్ పి డి ఓ మరియు టి డి పి గ్రామనాయకులు జనార్దన్ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, తాడితలు పాల్గోనడం జరిగింది ఈ గోకులానికి గ్రామ రైతులు 10 శాతం అంటే 23000 రూపాయలు మరియూ ప్రభుత్వం తరుపున మిగిలింది కేటాయించడం జరిగింది. కావున అన్నీ గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గురిజాల గ్రామం లో గోకులం ప్రారంభించిన బీటెక్ రవి



సింహాద్రిపురం : పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని మల్లేల గ్రామం లో గోకులలను ప్రారంభించడం జరిగింది. సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, ముందుచూపుతో పనిచేస్తున్నారని, నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి నాయకుడు కావడం నిజంగా ఏపీకి వరం. కూటమి ప్రభుత్వం రైతులకోసం నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించడం శుభ పరిణామమని,తాజాగా ప్రారంభించిన గోకులం షెడ్లు, కోళ్ల పెంపకం కోసం కోళ్ళ ఫారాలు నిర్మించడం జరిగిందని, స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలి, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సాగు చేపట్టాలని, తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకోకుండా, గేదెలు.. మేకలు.. కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని, వాటికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుంది. ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన దిశగా ఆలోచించాలి. గత ప్రభుత్వం ధాన్యం సేకరణలో కూడా అవినీతికి పాల్పడిందని, కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిపి, రైతులకు సకాలంలో డబ్బు చెల్లిస్తుంది. ప్రతి కుటుంబం ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి , వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి , అధికారులు మరియు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల : హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని వారి నివాసంలో ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ 19వ డివిజన్ అధ్యక్షుడు బొట్ల నరేష్, 18వ డివిజన్ అధ్యక్షుడు ఏకు రఘుపతి, నాయకులు ఏకు కార్తిక్, ఏకు నవీన్, విక్రమ్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు.

వరంగల్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు మల్లికార్జున స్వామి-2025 బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు, రాష్ట్ర టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులకు స్వామి వారి కండువా కప్పి వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐనవోలు మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకుని ఉత్సవాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహకారంతో బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఉత్సవాలు సాఫీగా సాగేలా ముందుకు వెళ్తున్నా మన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఈవో కార్యాలయం నందు ఉత్సవ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు వివరించి ఉత్సవాలు సాఫీగా సాగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ , ధర్మకర్తలు, ఆలయ ఈవో నాగేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడువెంకటయ్య మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉద్యోగ అవకాశాలు సులువు ఎస్ ఐ నారాయణ

## వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం





పులివెందుల : పులివెందుల పట్టణం లోని వైయస్ ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ లో సంక్రాంతి సంబరాలలో భాగంగా జాతీయ యువజన దినోత్సవం పురస్క రించుకొని నెహ్రూ యువ కేంద్రం, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు 16 టీమ్ లు ఉత్సాహం గా పాల్గొని పోటాపోటీగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా ఫ్రాన్సిస్, సురేంద్ర, చిన్న లు వ్యవహరించి ఎర్రబల్లి హరిజన వాడ వేణు వండర్స్ టీమ్ విన్నర్ గాను , సింహాద్రిపురం పాలిటెక్నికల్ కళాశాల టీమ్ రన్నర్స్ గాను విజేతలు గా ప్రకటించారు. ఈ విజేతలకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎస్ ఐ నారాయణ, ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా విన్నర్ లకు 3,116 రూపాయలు నగదు తోపాటు మెమెంటో, మెడల్స్ అలాగే రన్నర్ లకు 2116 రూపాయలతో పాటు మెమెంటో, మెడల్స్ అందజేసి అభినందించారు.

## రూపాయి పతనం బెడిసికొడుతున్న ప్రయత్నాలు


**రూపీ ఏ 85.80**

**ఇంట్రాదేలో 53 పైసలు..చివర్లో 21 పైసల పతనం**



కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

## థర్డ్-పార్టీ యాప్స్‌పై పీపీఐలతో యూపీఐ పేమెంట్స్ ఆర్బీఐ అనుమతి




థర్డ్-పార్టీ మొబైల్ అప్లికేషన్స్ ద్వారా ప్రీపెయిడ్ పేమెం ట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పీపీఐ) వినియోగదారులు యూపీఐ లావాదేవీలను జరుపుకొనేందుకు ఆర్బీఐ శుక్రవారం అనుమతిచ్చింది. థర్డ్-పార్టీ యాప్స్ (ఫోన్‌పే వంటివి)ను వినియోగించి పూర్తిస్థాయి కేవైసీ కలిగిన పీపీఐ (స్మార్ట్ కార్డ్స్, గిఫ్ట్ కార్డ్స్, మెట్రో రైల్ కార్డ్స్, ఆన్‌లైన్ అకౌంట్స్, డిజిటల్ వ్యాలెట్స్ వంటివి) హోల్డర్స్ యూపీఐ పేమెంట్స్ చేయడం లేదా స్వీకరించడానికి వీలు కల్పిస్తున్నట్టు సెంట్రల్ బ్యాంక్ ఓ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ప్రస్తుతం థర్డ్-పార్టీ యాప్స్‌తో తమ బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేసుకొని మాత్రమే యూపీఐ పేమెంట్స్‌ను కస్టమర్లు చేసుకోగలుగుతున్నారు.

**బెడిసికొడుతున్న ప్రయత్నాలు**

కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

## దేశీయ మార్కెట్లోకి హెూండా యూనికార్న్ 2025 రూ.1.19 లక్షలకు లభ్యం

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) దేశీయ మార్కెట్లో హెూండా యూనికార్న్ 2025 ఆవిష్కరించింది. దీని ధర రూ.1,19,481 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్ ఇంజిన్, అదనపు ఫీచర్లతో ఈ మోటారు సైకిల్ అప్



డేట్ చేశారు. హెూండా యూనీకార్న్ 2025 మోటారు సైకిల్ 162.71సీసీ, సింగిల్ సిలిండర్, ఫ్యుయల్ %-% ఇంజెక్టెడ్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 13 హెచ్పీ విద్యుత్, 14.58 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ తో రూపుదిద్దుకున్నదీ బైక్. హెూండా యూనికార్న్ 2025 మోటారు సైకిల్ న్యూ ఆల్ -ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ విత్ క్రోమ్ ఎంబెల్లిష్ మెంట్స్‌తో వస్తోంది. న్యూ ఫుల్లీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, గేర్ పొజిషన్ ఇండికేటర్, సర్వీస్ డ్యూ ఇండికేటర్, ఎకో ఇండికేటర్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కలిగి ఉంటుంది. సింగిల్ వేరియంట్‌గా వస్తున్న హెూండా యూనికార్న్ 2025 మోటారు సైకిల్ పెరల్ ఇగ్నియస్ బ్లాక్, మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, రేడియంట్ రెడ్ మెటాలిక్ రంగుల్లో లభిస్తుంది.

## వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

అనంతపురం : వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు స్థానిక అశోక్ నగర్ లోని స్వామి వివేకానంద పార్కు లో అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి



వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గత వారంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ మరియు భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించడం జరిగింది. విద్యార్థులు స్వామి వివేకానంద వారి పై ప్రసంగాలు కొనసాగించారు. స్వామి వివేకానందుల వారికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది.సామూహిక భగవద్గీత పారాయణము గావించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీ ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, హరిత మొదలగువారు పాల్గొన్నారు. వివేకానంద యోగ కేంద్ర కార్యదర్శి శ్రీ హనుమంత రెడ్డి, కోఆర్డినేటర్ ఈ. న్. మారుతి ప్రసాద్, యోగా కేంద్ర ఇతర కార్యవర్గ సభ్యులు శ్రీ పుల్లయ్య, తారక రామయ్య, గురు రాజారావు, సుధాకర్ మూర్తి, కృష్ణవేణి, సుశీల, కృష్ణ , నవోమి తదితరుల ఆధ్వర్యంలో నేడు యోగ పోటీలు మరియు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొని వివేకానంద జయంతిని విశేషంగా జరుపుకోవడం జరిగింది.

# చిన్న షేరు.. తళుక్కు!



**ఈ ఏడాది 28.45% పెరిగిన బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ**

**మిడ్‌క్యాప్ ఇండెక్స్ 25.61% అప్**

**వచ్చే ఏడాదీ కొనసాగనున్న జోరు!?**

ఈ ఏడాదీ దలాల్ స్ట్రీట్‌లో చిన్న, మ?ధ్య స్థాయి కంపెనీల షేర్లే తళుక్కుమన్నాయి. ప్రధాన కంపెనీల స్టాక్స్ కంటే ఆకర్షణీయ ప్రతిఫలాలు పంచాయి. మార్కెట్లో ఆశావహ ట్రెండ్‌తోపాటు రిటైల్ ఇన్వెస్టర్ల పాత్ర గణనీయంగా పెరగడం ఇందుకు దోహదపడింది. 2024లో ఈక్విటీ సూచీలు వరుస రికార్డుల మోత మోగించాయి. మ్యూచువల్ ఫండ్ల ద్వారా, ముఖ్యంగా క్రమానుగత పెట్టుబడుల (సిప్) రూపంలో మార్కెట్లోకి ద్రవ్య ప్రవాహం భారీగా పెరగడంతోపాటు బలమైన ఆర్థిక మూలాలు, విధానపరమైన సానుకూలత తోడ్పడ్డాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన చర్యలు, సానుకూల పరిస్థితులతో లబ్ది పొందిన రియల్టీ, మౌలికం, హెల్త్‌కేర్, పునరుత్పాదక ఇంధనం రంగా లు మెరుగైన పనితీరు కనబరచడం ఈ ఏడాది స్మాల్, మిడ్‌క్యాప్ సూచీల వృద్ధికి ప్రధానంగా దోహదపడ్డాయని మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్ డైరెక్టర్ ఆరోరా చోప్రా అన్నారు. దేశంలో వినియోగం పుంజుకోవడంతో పాటు సాంకేతిక పురోగతి, ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ) వంటి పథకాలతో చిన్న కంపెనీల పనితీరు మెరుగైందన్నారు. వచ్చే ఏడాదిలోనూ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ స్టాక్స్ హవా కొనసాగనుందని వారు భావిస్తున్నారు. దేశీయంగా బలమైన వినియోగం, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం భారీగా వెచ్చిస్తుండటం ఇందుకు కలిసిరానున్నాయని వారు అభిప్రాయపడ్డారు. అయితే, స్మాల్, మిడ్‌క్యాప్ విభాగాల్లో ఇప్పటికే చాలా కంపెనీల షేర్లు అధిక ధరల వద్ద ట్రేడవుతుడటంతోపాటు కొన్ని రంగాల వృద్ధి మందగించిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెట్టుబడుల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆకర్షణీయ ధరకు లభిస్తున్న నాణ్యమైన స్టాక్స్‌ను ఎంచుకోవడం ద్వారా భవిష్యత్‌లో మెరుగైన ప్రతిఫలాలు అందుకునే వీలుంటుందన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు (ఈ నెల 23 నాటికి) బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 12,144.15 పాయింట్లు (28.45 శాతం) వృద్ధి చెందగా.. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 9,435.09 పాయింట్లు (25.61 శాతం) ఎగబాకింది. కాగా, ప్రధాన కంపెనీల ప్రాతినిధ్య సూచీ బీఎసఈ సెన్సెక్స్ మాత్రం 6,299.91 పాయింట్లు (8.72 శాతం) పెరిగింది. ఈ నెల 12న స్మాల్‌క్యాప్ సూచీ 57,827.69 పాయింట్ల వద్ద సరికొత్త జీవితకాల గరిష్ఠాన్ని నమోదు చేయగా.. మిడ్‌క్యాప్ ఇండెక్స్ సెప్టెంబరు 24న 49,701.15 వద్ద ఆల్‌టైం గరిష్ఠాన్ని రికార్డు చేసింది. కాగా, సెన్సెక్స్ రికార్డు గరిష్ఠం సెప్టెంబరు 27న 85,978.25 వద్ద నమోదైంది. 2023లో సెన్సెక్స్ 11,399.52 పాయింట్లు (18.73 శాతం) వృద్ధి చెందగా.. స్మాల్‌క్యాప్ సూచీ 13,746.97 పాయింట్లు (47.52 శాతం), మిడ్‌క్యాప్ 11,524.72 పాయింట్లు (45.52 శాతం) ఎగబాకాయి. 2022లో మాత్రం స్మాల్‌క్యాప్ 1.80 శాతం, మిడ్‌క్యాప్ 1.37 శాతం వృద్ధికి పరిమితం కాగా.. సెన్సెక్స్ 4.44 శాతం పెరిగింది.

### 2025లో రూ.2 లక్షల కోట్ల పైనే!

### ఐపీఓ ద్వారా నిధుల సమీకరణపై పాంటోమత్ గ్రూప్ అంచనా

అత్యధిక కంపెనీలు పబ్లిక్ ఇష్యూల (ఐపీఓ)కు వస్తున్న దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం. ఈ ఏడాది అమెరికాతో పోలిస్తే రెండింతలు, యూరప్ కంటే 2.5 రెట్ల కంపెనీలు భారత్‌లో పబ్లిక్ ఇష్యూకు వచ్చాయని పాంటోమత్ గ్రూప్ అధ్యయన నివేదిక వెల్లడించింది. ఈ ఏడాదిలో నవంబరుతో ముగిసిన 11 నెలల్లో 76 కంపెనీలు ఐపీఓల ద్వారా మొత్తం రూ.1.3 లక్షల కోట్లు సమీకరించాయి. వచ్చే ఏడాది ఐపీఓ నిధుల సమీకరణ రూ.2 లక్షల కోట్ల మైలురాయిని దాటవచ్చని పాంటోమత్ గ్రూప్ అంచనా వేసింది. వచ్చే ఏడాదిలో ఆఫర్‌ను ప్రారంభించేందుకు వీలుగా 34 కంపెనీలు ఇప్పటికే సెబీ అనుమతి పొందాయని.. వాటి మొత్తం నిధుల సమీకరణ లక్ష్యం రూ.41,462 కోట్లుగా ఉందని రిపోర్టులో వెల్లడించింది. మరో రూ.98,672 కోట్ల విలువైన 55 కంపెనీల ఐపీఓలు సెబీ అనుమతి కోసం వేచి చూస్తున్నాయని.. వచ్చే ఏడాదిలో వీటికీ గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశాలున్నాయంది.

# 6 నెలలు.. రూ.21,367 కోట్లు

**2024-25 ప్రథమార్ధంలో బ్యాంకుల్లో**

**8 రెట్లు పెరిగిన మోసాలు.. ఆర్‌బీఐ నివేదిక వెల్లడి**




ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా బ్యాంకుల్లో మోసాలు మాత్రం తగ్గడం లేదు. ఏదోలా మాయ చేసి కేటుగాళ్లు దర్జాగా బ్యాంకుల నుంచి కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి ఆరు నెలల్లోనే దేశంలోని బ్యాంకుల్లో 18,461 మోసపూరిత కేసులు నమోదయ్యాయి. ఈ మోసాలతో కొట్టేసిన సొమ్ము రూ.21,367 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం (2023 -24) ఇదే కాలంలో నమోదైన రూ.2,623 కోట్లతో పోలిస్తే ఇది ఎనిమిదింతలు ఎక్కువ. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గురువారం దీనికి సంబంధించి 'ట్రెండ్ అండ్ ప్రోగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2023-24' పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది. ఈ మోసాలతో బ్యాంకింగ్ వ్యవస్థ పేరు ప్రతిష్ఠలతో పాటు నిర్వహణ, వ్యాపారపరమైన ఇబ్బందులు, వాటి ఆర్థిక స్థిరత్వం, ఖాతాదారుల నమ్మకానికి సవాల్‌గా మారాయని తెలిపింది.


**పీఎసబీల వాటానే ఎక్కువ**

గత ఆర్థిక సంవత్సరం దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో నమోదైన ఇంటర్నెట్, కార్డు మోసాల్లో 67.1 శాతం ప్రైవేట్ బ్యాంకుల్లో నమోదయ్యాయని ఆర్‌బీఐ నివేదిక తెలిపింది. అయితే నష్టపోయిన సొమ్ముపరంగా చూస్తే ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎసబీ)లే అత్యధికంగా నష్టపోయాయి. ఇటీవల కొన్ని డిజిటల్ లెండింగ్ సంస్థలు ఆర్‌బీఐ నియంత్రణలోని బ్యాంకులు, ఆర్థిక సంస్థల అనుబంధ సంస్థలమని చెప్పుకుని మోసం చేయడమూ పెరిగిపోయిందని నివేదిక పేర్కొంది. దీంతో ఈ మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ మోసాలకు పాల్పడే డిజిటల్ లెండిగ్ యాప్స్ పేర్ల తో ఒక జాబితా రూపొందించేందుకు సిద్ధమవుతోంది.

**రూ.3.5 లక్షల కోట్ల నికర లాభాలు**

మోసాలు పెరిగి పోతున్నా దేశంలోని వాణిజ్య బ్యాంకులు వరుసగా ఆరో సంవత్సరంలోనూ లాభాలు నమోదు చేయడం విశేషం. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బ్యాంకులు రూ.3.5 లక్షల కోట్ల నికర లాభాలు నమోదు చేశాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోలిస్తే ఇది రూ.87,000 కోట్లు ఎక్కువ. మళ్లీ ఇందులో ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎసబీ) వాటానే రూ.1.46 లక్షల కోట్లుగా ఉంది.

# ఈరోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



దేశంలో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. యూఎస్ డాలర్ బలపడటం సహా పలు అంశాల నేపథ్యంలో వీటి ధరలు క్రమంగా పడిపోతున్నాయి. అయితే నేడు ఏ మేరకు తగ్గాయి, ఎంత ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. భారతదేశంలో బంగారం(%స్రశీశ్రీ‌ు%), వెండి ధరలు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారుతుంటాయి. దీంతోపాటు గ్లోబల్ మార్కెట్లో ధరలు, అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహం, డాలర్ వ్యత్యాసాలు, దేశీయ మార్కెట్ నిర్ణయాలు కూడా ఈ ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ క్రమంలో నేడు ఉదయం 6.25 గంటల నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 76,150కి చేరుకుంది. ఇది నిన్నటితో పోల్చితే 150 రూపాయల తగ్గింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 69,804కు చేరుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 76,410కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ. 70,043కు చేరింది. ఇక రేట్ల గురించి తెలుసుకుంటే కిలో వెండి ధర రూ. 89,350 స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో బంగారం, వెండి రేట్ల గురించి ఇక్కడ చూద్దాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)**

హైదరాబాద్‌లో రూ. 76,410, రూ. 70,043
విజయవాడలో రూ. 76,410, రూ. 70,043
ఢిల్లీలో రూ. 76,150, రూ. 69,804
చెన్నైలో రూ. 76,510, రూ. 70,134
ముంబైలో రూ. 76,290, రూ. 69,933
కోల్‌కతాలో రూ. 76,190, రూ. 69,841
వడోదరలో రూ. 76,390, రూ. 70,024

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు)
చెన్నైలో రూ. 89,470
ముంబైలో రూ. 89,210
ఢిల్లీలో రూ. 89,060
హైదరాబాద్‌లో రూ. 89,350
విశాఖపట్నంలో రూ. 89,350
వడోదరలో రూ. 89,330
కోల్‌కతాలో రూ. 89.090

22, 24 క్యారెట్ల మధ్య తేడా మీకు తెలుసా?

బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు %×ూా% (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్క్ ఇస్తారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను 22 క్యారెట్ల బంగారంలో 9% కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 24 క్యారెట్ల బంగారం విలాసవంతమైనది అయినప్పటికీ, దీనిని ఆభరణాలు తయారు చేయడానికి ఉపయోగించుకోలేరు. అందుకే చాలా మంది దుకాణదారులు 22 క్యారెట్ల బంగారం విక్రయిస్తారు.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# 2025లో జోరుగా విదేశీ పెట్టుబడులు!

**2024లో ఫారిన్ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు భారీగా వెనక్కి**


**కొత్త ఏడాదిలో మళ్లీ పుంజుకోవచ్చంటున్న మార్కెట్ విశ్లేషకులు**

గత సంవత్సరం భారత స్టాక్ మార్కెట్లో జోరుగా పెట్టుబడులు పెట్టిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫపీఐ).. 2024లో తమ ఇన్వెస్ట్‌మెంట్లను భారీగా వెనక్కి తీసుకున్నారు. దాంతో ఈ ఏడాది మొత్తానికి ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,000 కోట్ల స్థాయికి పరిమితం కానున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లో అధిక వాల్యువేషన్లు, అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల సీజన్ నిరాశపర్చడం, అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గుదల కారణంగా అక్కడి బాండ్ల రేటు పెరగడం వంటి అంశాలు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణకు ప్రధాన కారణమయ్యాయి. కొత్త సంవత్సరం (2025)లో ఈ పెట్టుబడుల ప్రవాహం మళ్లీ పుంజుకోవచ్చని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మెరుగుపడనున్న కార్పొరేట్ కంపెనీల పనితీరు ఇందుకు దోహదపడనుందని వెంచురా సెక్యూరిటీస్ రీసెర్చ్




విభాగ అధిపతి వినీత్ బోలింజ్‌కర్ అన్నారు. అయితే, మన మార్కెట్లో చాలా కంపెనీల షేర్లు ఇప్పటికీ అధిక ధరల వద్ద ట్రేడవుతుండటంతో పాటు ఆసియాన్, లాటిన్ అమెరికా మార్కెట్లలో షేర్లు ఆకర్షణీయ ధరలకు లభిస్తుండటం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ముప్పు, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ సహా అభివృద్ధి చెందిన దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేట్ల తగ్గింపు, ట్రంప్ సుంకాల వడ్డన వంటి పరిణామాలు మన మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పరిమితం చేసే ప్రమాదమూ లేకపోలేదన్నారు. డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఈ నెల 24 నాటికి మన ఈక్విటీల్లో ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,052 కోట్లుగా నమోదయ్యాయి. డెట్ మార్కెట్లో మాత్రం రూ.1.12 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టారు. కాగా, 2023లో ఎఫ్‌పీఐలు మన ఈక్విటీల్లో నికరంగా రూ.1.71 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం సంవత్సరం (2022)లో రూ.1.21 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. 2019 నుంచి 2021 వరకు వరుసగా పెట్టుబడులు పెంచుకుంటూ వచ్చారు. ఈ ఏడాది విషయానికొస్తే, జనవరి, ఏప్రిల్, మే, అక్టోబరు, నవంబరుల్లో పెట్టుబడులను భారీగా వెనక్కి తీసుకున్నారు. కేవలం అక్టోబరు, నవంబరులో మొత్తం రూ.1.16 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహ రించుకున్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, సవాళ్ల నేపథ్యంలోనూ ఈ ఏడాది భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) భారీగానే వచ్చాయి. ఈ జనవరి నుంచి నమోదైన నెలవారీ ఎఫ్‌డీఐల సగటు 450 కోట్ల డాలర్ల పైమాటే. 2025లోనూ ఎఫ్‌డీఐల జోష్ కొనసాగనుందని.

## భార్య ప్రిస్సిల్లాకు అపూర్వ కానుక ఇచ్చిన మెటా సీఈవో జుకర్‌బర్గ్.. ఫొటోలు వైరల్



ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు, మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తన భార్య ప్రిస్సిల్లా చాను పై తనకున్న ప్రేమను వినూత్నంగా చాటుకున్నారు. ఆమెకు జీవితాంతం గుర్తుండిపోయే అపూర్వ కానుక ఇచ్చారు. రోమన్ సంప్రదాయంలో ఆమె శిల్పాన్ని చెక్కించి బహుమతిగా ఇచ్చారు. ఈ విగ్రహాన్ని ఇంటి పెరట్లో ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జుకర్ బర్గ్ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. తన విగ్రహం వద్ద ప్రిస్సిల్లా కాఫీ తాగుతూ ఫొటోలకు ఫోజులిచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ శిల్పాన్ని న్యూయార్క్ నగరానికి చెందిన ప్రసిద్ధ కళాకారుడు డేనియల్ అర్షమ్ రూపొందించినట్లు తెలిసింది.కాగా, జుకర్‌బర్గ్ %-% ప్రిస్సిల్లాది ప్రేమ వివాహం అన్న విషయం తెలిసిందే. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలో ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఇది కాస్తా ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్లపాటు డేటింగ్‌లో ఉన్నారు. 2012 మే 19న వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. ఈ ప్రేమ జంటకు ముగ్గురు సంతానం. 2015లో మాక్సిమా చాన్ అనే అమ్మాయి జన్మించింది. ఆ తర్వాత ఆగస్టు 2017లో మరో పాప 'ఆగస్ట్' జన్మించింది. ఇక గతేడాది అంటే 2023 మార్చిలో మరో పాప అరేలియా చాన్‌కు ప్రిస్సిల్లా జన్మనిచ్చిన విషయం తెలిసిందే.

## బీవోబీ మాన్‌సూన్ డిపాజిట్ స్కీం

### 399 రోజుల కాలపరిమితి డిపాజిట్లపై 7.25 శాతం వడ్డీ ఆఫర్

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) డిపాజిట్‌దా రులకు ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. మాన్‌సూన్ ధమాఖా పేరుతో ప్రవేశపెట్టిన ఈ స్కీం కింద అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. 399 రోజుల కాలపరిమితితో డిపాజిట్ చేసినవారికి 7.25 శాతం వడ్డీను చెల్లించనున్నది. అలాగే 333 రోజుల కాలపరిమితి కలిగిన మరో డిపాజిట్ స్కీంపై కూడా 7.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. దీంతోపాటు ఈ నెల 13 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల డిపాజిట్లపై వడ్డీరేట్లలో పలు మార్పులు చేసింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటు 4.25 శాతం నుంచి 7.25 శాతం మధ్యలో చెల్లిస్తున్నది. సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం అధనంగా 4.75 శాతం మొదలుకొని 7.75 శాతం గరిష్ఠ స్థాయిలో ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. అలాగే ఇప్పటికే ఫెడరల్ బ్యాంక్, పీఎన్‌బీ, కర్ణాటక బ్యాంక్, యూబీఐలు తమ వడ్డీరేట్లలో మార్పులు చేశాయి కూడా.


## బిజినెస్ క్లాస్‌కు పెరుగుతున్న డిమాండ్

### ఇప్పటికే ఆఫర్ చేస్తున్న ఎయిర్ ఇండియా, విస్తారా..త్వరలో ఇండిగో





భారత్‌లో బిజినెస్ క్లాస్‌లో విమాన ప్రయాణం చేసే వారి సంఖ్య నానాటికి పెరుగుతున్నది. ప్రయాణ సౌలభ్యం కోసం బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించేందుకు చాలా మంది మొగ్గు చూపిస్తున్నారు. దీంతో ఈ తరగతి ప్రయాణికులను ఆకట్టుకోవడానికి విమాన రంగ సంస్థల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. ఇప్పటికే ఎయిర్ ఇండియా, విస్తారా సంస్థలు ఈ బిజినెస్ క్లాస్ ప్రయాణ సేవలు అందిస్తుండగా..తాజాగా దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో కూడా వీటికి పోటీకి సిద్ధమైంది. నవంబరు నుంచి 'ఇండిగోస్ట్రెచ్' పేరిట బిజినస్ క్లాస్ సేవలు అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఢిల్లీ నుంచి దేశంలోని వివిధ మెట్రో నగరాలకు ప్రయాణించే 12 విమానాల్లో మొదట బిజినెస్ క్లాస్ సీట్లను ఏర్పాటు చేయనుంది.

## వెంటనే స్పామ్ కాల్స్‌పై వేటేయండి!




### టెలికం కంపెనీలకు ట్రాయ్ ఆదేశం

స్పామ్ కాల్స్‌తో ఇబ్బందులు పడుతున్నవారికి భారీ ఊరట లభించినట్లు అయింది. వీటిని నియంత్రించడానికి టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ ఇప్పటికే నడుం బిగించగా..తాజాగా వీటికి సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్టర్ కానీ టెలి మార్కెట్ సేవలు అందిస్తున్న సంస్థల నుంచి వచ్చే కాల్స్‌ను వెంటనే నిలిపివేయా లని టెలికం సంస్థలకు ట్రాయ్ స్పష్టంచేసింది. ప్రమోషనల్, ప్రీ రికార్డెడ్, కంప్యూటర్ జనరేటెడ్ కాల్స్‌ను వెంటనే నిలిపివేసేతే ఆదేశాలు అమలు చేయాలని, దీనిపై క్ర మం తప్పకుండా నివేదిక అందచేయాలని ఆదేశించింది. ప్రతినెల 1న, 16వ తేదీన ఇందుకు సంబంధించి డాటాను సమర్పించాలని సూచించింది. స్పామ్ కాల్స్‌పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ట్రాయ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై రెండేండ్ల పాటు యాక్సెస్‌ను నిలిపివేస్తామని, బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించింది. స్పామ్ కాల్స్‌పై గత వారం బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, టాటా టెలి సర్వీసెస్ తదితర టెలికం కంపెనీల చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్లతో ట్రాయ్ చీఫ్ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడటం గమనార్హం.




## జోస్ ఆలుక్కాస్‌లో 60 ఏండ్ల వేడుకలు

### 6 కోట్ల విలువైన బహుమతులు

దేశీయ రిటైల్ నగల వ్యాపారంలో అగ్రగామి సంస్థ జోస్ ఆలుక్కాస్.. 60 ఏండ్ల వేడుకలకు వేదికైంది. 1964లో కేరళలోని త్రిస్సూర్‌లో మొదలైన ఈ సంస్థ.. తెలంగాణ, ఏపీసహా దక్షిణాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున విస్తరించింది. గల్ఫ్‌లోనూ వ్యాపార కార్యకలాపాలు చేస్తున్నది. ఈ క్రమంలోనే ఇప్పుడు 60వ వార్షికోత్సవాలను జరుపుకొంటున్నది. ఇందులో భాగంగా తమ కస్టమర్లకు రూ.6 కోట్ల విలువైన బహుమతులను అందిస్తున్నది. వీటిలో 6 ఎంజీ ఆస్టర్ కార్లతోపాటు వివిధ రకా ల గృహోపకరణాలు, బంగారు నాణేలూ ఉన్నాయి. అంతేగాక వజ్రాభరణాలపై 20 శాతం, ప్లాటినం నగలపై 7 శాతం తగ్గింపునూ పొందవచ్చు. ఆకర్షణీయ రీతిలో డైమండ్ జ్యుయెల్లరీ ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉన్నది.

**హీరో లాభం 1,032 కోట్లు**

ద్విచక్ర వాహన సంస్థ హీరో మోటోకార్ప్ లాభా లు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను పన్నులు చెల్లించిన తర్వాత రూ.1,032 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని

## కొనుగోళ్లకు దూరంగా..79 వేల దిగువకు సెన్సెక్స్

### ఒక్కరోజే 693 పాయింట్లు పతనం
### 208 పాయింట్లు దిగజారిన నిఫ్టీ
### అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
### రూ.4.52 లక్షల కోట్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 692.89 పాయింట్లు లేదా 0.87 శాతం క్షీణించి 79 వేల స్థాయికి దిగువన 78,956.03 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 759.54 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 208 పాయింట్లు లేదా 0.85 శాతం కోల్పోయి 24,139 వద్ద స్థిరపడింది. విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణల మధ్య హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, ఐటీసీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ విలువ అత్యధికంగా 3 శాతానికిపైగా పడింది.

**రంగాలవారీగా..**

కమోడిటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌ను ఇన్వెస్టర్లు దూరం పెట్టారు. 1.84 శాతం నుంచి 1.45 శాతం మేర కోల్పోయాయి. మెటల్, సర్వీసెస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లూ మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. 1.37 శాతం నుంచి 0.84 శాతం మేర పడిపోయాయి. అలాగే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.16 శాతం, మిడ్‌క్యాప్ 0.98 శాతం తగ్గాయి. నిజానికి ఈక్విటీ మార్కెట్లు ఉదయం ఆరంభంలో స్వల్ప నష్టాలతోనే మొదలయ్యాయి. అయితే సమయం గడుస్తున్నకొద్దీ నష్టాలు పెరుగుతూపోయాయి. జూలై నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆకర్షణీయ స్థాయిలో తగ్గుముఖం పట్టినా.. జూన్ నెలలో పారిశ్రామికోత్పత్తి సూచీ పతనం కావడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

**గ్లోబల్ మార్కెట్లలో..**

అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. ఆసియా ప్రధాన మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐరోపాలోని కీలక సూచీలైన జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ కూడా లాభాల్లోనే కదలాడుతున్నాయి. సోమవారం అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఒక్కరోజే విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) రూ.4,680.51 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు.

**మార్కెట్ విలువ క్షీణత**

వరుస నష్టాల్లో కదలాడుతున్న స్టాక్ మార్కెట్లలో మదుపరుల సంపద క్రమేణా ఆవిరైపోతున్నది. ఈ ఒక్కరోజే రూ.4.52 లక్షల కోట్లు హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,52,565.44 కోట్లు క్షీణించి రూ.4,45,30,265.42 కోట్ల (5.30 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది. సోమవారం కూడా భారీ నష్టాలనే అందుకున్నా.. ఆఖర్లో సూచీలు కోలుకున్నాయి. దీంతో నష్ట తీవ్రత స్వల్పంగానే ఉన్నది.

**నష్టాల్లోనే అదానీ గ్రూప్ షేర్లు**

అదానీ గ్రూప్ అక్రమాల వ్యవహారంలో సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ సంస్థల షేర్లు నష్టాలను ఎదుర్కొంటున్నాయి. బీఎస్ఈలో మంగళవారం కూడా 10 షేర్లలో 7 నష్టాలకే పరిమితం కావాల్సి వచ్చింది. అదానీ టోటల్ గ్యాస్ (1.94 శాతం), అదానీ గ్రీన్ ఎనర్జీ (1.38 శాతం), అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (0.70 శాతం) షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. అదానీ విల్మర్ (2.37 శాతం), అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1.92 శాతం),

## రూ.30 వేల కోట్ల టెండర్ల రద్దు.. రైల్వే శాఖ సంచలన నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ.30 వేల కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమీ-హై-స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్‌ను పిలిచారు. ఇందుకోసం అల్‌స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్‌ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్‌ని రద్దు చేసినట్టు ఆల్‌స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్‌గా నిలిచింది.

**కారణమిదే..**

రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా.. ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ.140 కోట్లకు తగ్గించాలని ఆల్‌స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ.. ఆల్‌స్టోమ్ ఇండియా రూ.140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ.145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్‌కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్‌స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం.మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ.170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్‌లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్‌కు రూ.120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా.. రైలు సెట్‌లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ.17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి.

**వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అంటే...**

దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

## భారత్ మార్కెట్‌లో సరికొత్తగా 3 ఫోన్లు ఆవిష్కరించిన గూగుల్

సరికొత్త స్మార్ట్ ఫోన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి గుడ్‌న్యూస్. గూగుల్ కంపెనీ ఇటీవల పిక్సెల్ 9, పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ ఫోన్‌లను అధికారికంగా ఆవిష్కరించింది. ఈ మధ్యే నిర్వహించిన 'మేడ్ బై గూగుల్' ఈవెంట్‌లో భారత్ మార్కెట్‌లోకి ఈ ఫోన్లను విడుదల చేసింది.ఈ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త టెన్సర్ జీ4 ఎస్‌వోసీ, టైటాన్ ఎం2 సెక్యూరిటీ చిప్ ఆధారంగా ఈ ఫోన్లు పనిచేస్తాయి. ఈ మూడు మోడల్ ఫోన్లు నీరు, ధూళి నిరోధకత ఫీచర్‌ను కలివున్నాయి. రిఫ్రెష్ రేటింగ్ ఐపీ68గా ఉంది. ఇక ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్‌లు, సెక్యూరిటీ ప్యాచ్‌లు, పిక్సెల్ డ్రాప్‌లను ఏడేళ్లపాటు కంపెనీయే అందించనుంది.

**ధరలు ఇవే..**

ఆగస్టు 22 నుంచి ఈ ఫోన్ల అమ్మకాలు మొదలుకానున్నాయి. ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్ రిటైల్ స్టోర్‌లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుంది. ధర విషయానికి వస్తే.. పిక్సెల్ 9 రేటు రూ.79,999గా ఉంది. ఈ ఫోన్ స్టోరేజీ 12జీబీ ర్యామ్ం 256జీబీగా ఉంది. పియోనీ, పింగాణీ, అబ్సిడియన్, వింటర్‌గ్రీన్ రంగులలో ఈ ఫోన్ లభిస్తుంది. ఇక పిక్సెల్ 9 ప్రో ఫోన్ ధర రూ.1,09,999 ఉండగా.. 16జీబీ ర్యామ్, 256జీబీగా ఉంది. హాజెల్, పింగాణీ, రోజ్ క్వార్జ్, అబ్సిడియన్ రంగులలో అందుబాటులో ఉంటుంది. ఇక పిక్సెల్ 9 ప్రో మ్యాక్ ధర రూ.1,24,999గా ఉంది. ఈ ఫోన్ స్టోరేజీ 16జీబీ ర్యామ్ ం 256జీబీగా ఉంది.

**ప్రత్యేక ఫీచర్లు ఇవే..**

పిక్సెల్ 9 డిస్‌ప్లే సైజు 6.3-అంగుళాలుగా ఉంది. 120హెడ్జ్ రిఫ్రెష్ రేట్, 2,700 నిట్స్ బ్రైట్‌నెస్, టెన్సార్ జీ4 ఎస్‌వోసీ పవర్డ్, టైటాన్ ఎం2 సెక్యూరిటీ చిప్ ఆధారంగా ఈ ఫోన్ పనిచేస్తుంది. ఈ ఫోన్ బ్యాక్ కెమెరా డ్యూయల్ కెమెరా సెటప్‌తో వచ్చింది. 50-మెగాపిక్సెల్ వైడ్-యాంగిల్ కెమెరా, 48-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ కెమెరాతో అద్భుతంగా పనిచేస్తుంది. ఇక 10.5 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరాతో ముందువైపున ఉంది. బ్యాటరీ కెపాసిటీ 4,700 ఎంఏహెచ్, 45 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, క్యూఐ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంది.

**ప్రో, ప్రో ఎక్స్‌ఎల్ ప్రత్యేకతలు ఇవే..**

పిక్సెల్9 ప్రో రిఫ్రెష్ రేట్ 120హెట్జ్‌గా ఉంది. బ్రైట్‌నెస్3,000 నిట్స్, డిస్‌ప్లే 6.3-అంగుళాల సూపర్ ఆక్యూ ఓఎల్ఈడీగా ఉన్నాయి. ఇక పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ 6.8-అంగుళాల సూపర్ ఆక్టువా ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో తయారైంది. కాగా పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఫోన్‌లలో ఒకే మాదిరిగా కొన్ని ఫీచర్లు ఉన్నాయి. ఈ రెండు మోడల్ ఫోన్లలో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. 50-మెగాపిక్సెల్ వైడ్ యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్‌గరిష్టంగా 30రెట్లు సూపర్ రెస్ జూమ్, 5రెట్లు ఆప్టికల్ జూమ్‌తో 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉన్నాయి. రెండింటికీ 42-



మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉంది. ఇక రెండు మోడళ్లు 8కే క్వాలిటీతో వీడియో రికార్డింగ్ కూడా చేసుకోవచ్చు.బ్యాటరీ సామర్థ్యం విషయానికి వస్తే..ం

## దీర్ఘకాలానికి మన మార్కెట్లు భేష్

### యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్
### 20 నుంచి మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్

యూనియన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) ఈ నెల 20న కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాన్ని ప్రారంభిస్తోంది. మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ పేరుతో ప్రారంభించే ఈ పథకం నిధుల్లో 60 నుంచి 85 శాతం మార్కెట్ పరిస్థితులను బట్టి ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్ చెప్పారు. మిగతా నిధులను పెద్దగా నష్టభయం (రిస్క్) లేని బంగారం, వెండి ఈటీఎఫ్‌లు, రుణ పత్రాల్లో మదుపు చేస్తామన్నారు. ఈ పెట్టుబడి వ్యూహంతో మల్టీ అసెట్స్ అలోకేషన్ ఫండ్ ద్వారా మదుపరులు మంచి రాబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు. సెప్టెంబరు 3 వరకు సబ్‌స్క్రిప్షన్స్ స్వీకరించే ఈ పథకం ద్వారా రూ.1,000 కోట్లకుపైగా సమీకరించాలని యూనియన్ ఎంఎఫ్ భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం యూనియన్ యాక్టివ్ మూమెంటమ్ ఫండ్ పేరుతో మరో కొత్త పథకాన్ని ప్రారంభించే యోచన ఉందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఇప్పటికే సెబీకి సమర్పించినట్టు చెప్పారు.పసిడి భవిష్యత్ భేష్: అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తే పసిడి ధర మరింత పెరిగే అవకాశం ఉందని నాయర్ చెప్పారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలూ ఇందుకు దోహదం చేస్తాయన్నారు. వచ్చే ఐదేళ్లలో పసిడి మదుపరులకు మంచి లాభాలు పంచే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. కాగా దేశీయ స్టాక్ మార్కెట్ విలువలు.. ప్రస్తుతం కొద్దిగా అతిగానే కనిపిస్తున్నట్టు నాయర్ చెప్పారు. దీర్ఘకాలానికి చూస్తే మాత్రం మన స్టాక్ మార్కెట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. వేగంగా పెరుగుతున్న జీడీపీ వృద్ధి రేటు, వ్యక్తిగత ఆదాయాలు ఇందుకు దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుతం ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మన దేశం వచ్చే మూడు నాలుగేళ్లలో మూడో స్థానానికి ఎదగనున్న విషయాన్ని నాయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలుగు రాష్ట్రాలు కీలకం: తమ నిధుల సమీకరణలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలది అత్యంత కీలక పాత్ర అని నాయర్ అన్నారు. గత ఆర్థిక సంవత్సరం తెలంగాణ నుంచి సమీకరించిన నిధులు, అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 76 శాతం పెరిగినట్టు చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికి రూ.16,500 కోట్లుగా ఉన్న తమ పథకాల ఆస్తుల విలువ (ఏయూఎం) ఈ ఆర్థిక సంవత్సరం చివరికి రూ.25,000 కోట్లు అధిగమించే అవకాశం ఉందన్నారు. వృద్ధి రేటు యాభై శాతానికి పైగా ఉండే అవకాశం ఉందన్నారు.

**ఫస్ట్ క్రై లిస్టింగూ హిట్టే..**

ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌క్రై మాతృసంస్థ బ్రెయిన్‌బీస సొల్యూషన్స్ లిమిటెడ్ సైతం లిస్టింగ్ రోజున భారీగా లాభపడింది. ఇష్యూ ధర రూ.465తో పోలిస్తే, బీఎసఈలో కంపెనీ షేరు 34.40 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద లిస్టయింది. ఒకదశలో 52 శాతం వృద్ధితో రూ.707.05 వద్దకు ఎగబాకినప్పటికీ, చివరికి 45.86 శాతం లాభంతో రూ.678.25 వద్ద ముగిసింది.

## బీటీ గ్రూప్‌లో భారతికి 24.5% వాటా

**డీల్ విలువ రూ.33,590 కోట్లు**

రెండో అతిపెద్ద వాటాదారుగా కంపెనీ జూ బ్రిటన్‌కు కార్యకలాపాలు విస్తరించిన సునీల్ మిట్టల్ టెలికాం దిగ్గజం సునీల్ భారతి మిట్టల్ నాయకత్వంలోని భారతి ఎంటర్‌ప్రైజెస్ తన కార్యకలాపాలను బ్రిటన్‌కు విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఆ దేశంలో బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ టెలికాం సేవలు అందించే బ్రిటిష్ టెలికాం (బీటీ) గ్రూప్‌లో 24.5 శాతం వాటాను చేజిక్కించుకుంది. ఆల్టైస్ యూకే అనే సంస్థ నుంచి భారతి గ్రూప్ ఈ వాటాను కొనుగోలు చేసింది. అయితే ఇందుకు ఎంత మొత్తం ఖర్చు చేసిందీ కంపెనీ వెల్లడించలేదు. మార్కెట్ వర్గాలు మాత్రం ఈ డీల్ విలువ ఎంత లేదన్నా 400 కోట్ల డాలర్ల (సుమారు రూ.33.590 కోట్లు) వరకు ఉంటుందని అంచనా వేస్తున్నాయి. డీల్‌లో భాగంగా బీటీ గ్రూప్ విలువను 15,000 కోట్ల డాలర్లుగా లెక్కించారు.డీల్ విజయవంతమైతే ఒక భారతీయ కంపెనీ.. విదేశాల్లో ఇంత పెద్ద మొత్తం పెట్టుబడిగా పెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది. భారతి ఎంటర్‌ప్రైజెస్ తన అనుబంధ సంస్థ భారతి గ్లోబల్ ద్వారా ఈ కొనుగోలు జరిగింది. ఈ డీల్‌తో బీటీ గ్రూప్‌లో భారతి గ్రూప్ రెండో అతిపెద్ద వాటాదారుగా అవతరించనుంది. కాగా పెట్టుబడి లాభాల కోసమే బీటీ గ్రూప్‌లో వాటా కొనుగోలు చేసినట్లు భారతి ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది.

**అరుదైన అవకాశం**

'బీటీ గ్రూప్‌లో ఇంత పెద్ద వాటా కొనుగోలు చేయడం అరుదైన అవకాశం' అని సునీల్ మిట్టల్ కుమారుడు, భారతి గ్లోబల్ కంపెనీ ఎండీ శ్రవిన్ భారతి మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఇన్వెస్టర్‌గా బీటీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. భారతి గ్రూప్ చైర్మన్ సునీల్ మిట్టల్ కూడా ఈ కొనుగోలుపై

# మొదలైంది సంక్రాంతి సందడి

## చౌటుప్పల్ పట్టణంలో విజయవాడ వైపు వాహనాల రద్దీ



ఉమ్మడి జిల్లాలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. రేపటి నుంచి పాఠశాలలకు సెలవులు ఉండటంతో విద్యార్థులు ఇంటిముఖం పట్టారు. దీంతో అటు బస్టాండ్లలో, హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఉమ్మడి జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన వారు స్వస్థలాలకు చేరుతుండటంతో జాతీయ రహదారులపై రద్దీ మొదలైంది.

### జాతీయ రహదారులపై రద్దీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద మొదలయ్యే హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి(65) నల్లగొండ జిల్లా మీదుగా సూర్యాపేట జిల్లా లోని కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ముగుస్తుంది. సుమారు 151 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారి గుండానే ఉమ్మడి జిల్లాకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి చెందిన వారూ ప్రయాణిస్తుండటంతో రద్దీ మొదలైంది. శుక్రవారం ఉదయం అంతంత మాత్రంగా ఉన్న వాహనాల రాక, సాయంత్రానికి ఊపందుకుంది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద రోజు వారీగా 35వేల వాహనాల వరకు రాకపోకలు సాగిస్తుండగా శుక్రవారం అదనంగా 8000 వాహనాలు అదనంగా రాకపోకలు సాగించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద సాధారణ రోజుల్లో 12వేల నుంచి 13వేల వహనాలు ప్రయాణిస్తుండగా శుక్రవారం ఇరువైపులా 18వేల వాహనాల వాహనాలు వెళ్లాయి. ట్రాఫిక్ నిలిచిపోకుండా నార్కట్‌పల్లిఅద్దంకి హైవేపై మాడ్గులపల్లి వద్ద పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

### పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

పాఠశాలలకు పండుగ సెలవులు ఉండటంతో శుక్రవారం పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి వైభవనాన్ని ప్రతిబింబించేలా రంగ వల్లుల పోటీలు, పతంగుల ఎగిరివేత, గంగిరెద్దుల విన్యాసాలు, పిండివంటలు, చిన్నారులకు భోగిపండ్లు, ఇతరత్రా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు ఆనందంగా గడిపారు. విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు పండుగను తలపించాయి.

### బస్టాండ్లలో సందడి

స్వగ్రామాలకు చేరుతున్న విద్యార్థులు, ప్రజలతో బస్టాండ్లు కిక్కిరిసాయి. ముఖ్యంగా భువనగిరి పట్టణంతో పాటు నల్లగొండ, సూర్యాపేట బస్టాండ్లలో సందడి కనిపించింది. బస్సుల్లో సీట్ల కోసం పోటీపడ్డారు. ప్రతీ బస్సు ప్రయాణికులతో నిండుగా వెళ్లింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బస్టాండ్లలో రద్దీ కనిపించింది. తొందరగా ఇంటికి వెళ్లే ఉత్సాహంతో బస్సు ఎక్కేందుకు కుస్తీలు పడ్డారు.

# జర్నలిస్టు రాజ్‌కుమార్‌పై పెట్టిన అక్రమ కేసును విత్‌డ్రా చేసుకోవాలి: మాజీ మంత్రి ఎర్రబెల్లి డిమాండ్




జనగామ: సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అక్రమ అరెస్టు చేసిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ను శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం అయిన కొడంగల్ లోని లగచర్లలో అమాయక గిరిజన రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డిది మొదటి నుంచి కక్షసాధింపు ధోరణి అని విమర్శించారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దుర్మార్గమైన పాలన చూడలేదని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొండాపురంకు చెందిన కాంగ్రెస్ గిరిజన నాయకుడు శ్రీనివాసు తన భార్య కాపురానికి రావడం లేదంటూ పీఎస్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పీఎస్ లో అక్రమంగా కొట్టించడంతో తాను ఒంటిపై పెట్రోల్ పోసుకున్నట్లు డెత్ స్టేట్మెంట్ ఇచ్చినా కూడా ఇంతవరకు దానిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తొర్రూరుకు చెందిన ఓ గిరిజన యువకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసి ఇటీవల ప్రభుత్వ నుంచి ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు ఆ యువకుడిని రెండు రోజులపాటు పీఎస్ లో పెట్టి కొట్టించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్జీ టీవీ యూట్యూబ్ జర్నలిస్టు రాజ్ కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో అనుకూలంగా పనిచేసిన వ్యక్తి. ప్రస్తుతం అతను ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా తన ఛానల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందున సీఎం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు ధోరణిలో ఆ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. రాజ్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును విత్ డ్రా చేసుకొని వెంటనే అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులపై అక్రమ కేసులు పెట్టి పోలీసుల చేత కొట్టిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని రైతులు, మహిళలు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల అభిప్రాయాన్ని మీడియా ద్వారా ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను ఇబ్బంది పెట్టడం సరైంది కాదన్నారు.

# సంక్రాంతి పండుగను ఏ రాష్ట్రాల్లో ఎలా పిలుస్తారంటే..

కొత్త ఏడాదిలో మకర సంక్రాంతి పండుగ సమయం రానే వచ్చింది. హిందూ మతంలో ఈ పండుగకు చాలా ప్రత్యేకత ఉంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన తర్వాత మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. పంచాంగం ప్రకారం ఈసారి సూర్యుడు జనవరి 14న ఉదయం 9:03 గంటలకు మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. కాబట్టి ఈ రోజున మకర సంక్రాంతి జరుపుకుంటారు. ఈ రోజున ప్రజలు పవిత్ర నదులలో స్నానం చేస్తారు. దానం చేయడంతోపాటు అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇలా చేయడం వల్ల పుణ్య ఫలితాలు లభిస్తాయని ప్రజలు భావిస్తారు. అయితే ఈ పండుగను దేశంలోని పలు రాష్ట్రాల్లో పలు విధాలుగా జరుపుకుంటారు. దీంతోపాటు అనేక ప్రాంతాల్లో అనేక విధాలుగా పిలుస్తుంటారు. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సంక్రాంతిని "మకర సంక్రాంతి" అని పిలుస్తారు. ఈ పండుగ మూడు రోజులపాటు జరుపుకుంటారు. భోగి (ముందు రోజు): ఈ రోజు ఇళ్లను శుభ్రం చేసుకుని పాత వస్తువులను కాల్చుతారు. ఆ తర్వాత ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి పండుగను ప్రారంభిస్తారు. సంక్రాంతి (ప్రధాన రోజు): మకర సంక్రాంతి రోజు పండుగ ప్రధానంగా వేడుకగా జరుపుతారు. ఈ రోజు పలు రకాల వంటకాలు, స్వీట్‌లు తయారుచేసి, పల్లెలో కొత్త పంటల పండుగ జరుపుకుంటారు కానుమా (మూడో రోజు): ఈ రోజు కొత్త పంట నుంచి వచ్చిన కొంత భాగాన్ని ప్రసాదించడం ఒక ముఖ్యమైన పద్ధతిగా భావిస్తారు.

తమిళనాడుజి

ఉత్తర భారతదేశం లాగే, దక్షిణ భారతదేశంలో కూడా మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో దీనికి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. తమిళనాడులో మకర సంక్రాంతిని పొంగల్‌గా జరుపుకుంటారు. పొంగల్ పండుగ నాలుగు రోజులు ఉంటుంది. పొంగల్ సమయంలో రైతులు తమ ఎద్దులను అలంకరించి పూజిస్తారు. దీంతో పాటు పొంగల్ రోజు వ్యవసాయానికి సంబంధించిన ఇతర విషయాలను పూజిస్తారు. ఈ పండుగను వ్యవసాయ ఉత్పాదకత, శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు.

కేరళ, కర్ణాటక

కేరళలో మకర సంక్రాంతి పేరు మకరవిళక్కు. ఈ రోజున శబరిమల ఆలయం దగ్గర ఆకాశంలో మకర జ్యోతి కనిపిస్తుంది. ప్రజలు దానిని సందర్శిస్తారు. కర్ణాటకలో ఈ పండుగను ఎల్లు బిరోధు అని పిలుస్తారు. ఈ రోజున మహిళలు కనీసం 10 కుటుంబాలతో చెరకు, నువ్వులు, బెల్లం, కొబ్బరితో చేసిన వస్తువులను మార్పిడి చేసుకుంటారు.

పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్

పంజాబ్‌లో మకర సంక్రాంతిని మాఘిగా జరుపుకుంటారు. మాఘి నాడు శ్రీ ముక్తసర్ సాహిబ్‌లో ఒక

# ఉపాధ్యాయుల స్థానానికి మల్క కొమురయ్య

**- కాంగ్రెస్‌లో ఇంకా తర్జన భర్జన**

**- బీఆర్ఎస్ అభ్యర్థి ఉంటారో లేదో తెలియని పరిస్థితి**

ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో బీజేపీ దూకుడుగా వ్యవహరిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో ఇంకా తర్జన భర్జన పడుతుంటే, బీఆర్ఎస్ అభ్యర్థిని నిలుపుతుందో, లేదోననే అనుమానం ఆ పార్టీ వర్గాల్లోనే వ్యవక్తమవుతున్నది. రాష్ట్రంలో సానుకూలంగా ఉన్న వాతావరణాన్ని వినియోగించుకొని ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ నాయకత్వం అభ్యర్థులను ప్రకటించింది. కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి సి అంజిరెడ్డిని ఉపాధ్యాయుల స్థానానికి మల్క కొమురయ్యను అభ్యర్థులుగా ప్రకటిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

### - ఫలించని బీజేపీ సీనియర్ నేతల ప్రయత్నాలు

పట్టభద్రుల స్థానానికి జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, కిసాన్ మోర్చా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్‌రావు గడిచిన నాలుగు నెలలుగా ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఒక వైపు ఓటర్లను నమోదు చేపిస్తూ తమకు అనుకూలంగా ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉన్న పార్టీ నేతలు ఆర్ఎస్ఎస్ ప్రముఖులను కలిసి తాము ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నామని అవకాశం కల్పించాలని కోరారు. అయితే చివరకు వారి ఆశలను వమ్ము చేస్తూ పార్టీ నాయకత్వం అంజిరెడ్డికి, మల్క కొమురయ్యకు అవకాశం కల్పించింది. మెదక్ జిల్లా రామచంద్రాపురంకు చెందిన సి అంజిరెడ్డి భార్య గోదావరి ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. అంజిరెడ్డి గత రెండు దశాబ్ధాలుగా ఎస్ఆర్ ట్రస్టును స్థాపించి గ్రామీణ ప్రాంతా లలోని పేదలకు తాగునీటి సౌకర్యాలు, విద్యావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా బందంపల్లికి చెందిన మల్క కొమురయ్య హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిర్వాహకులుగా ఉన్నారు. గత సంవత్సరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన మల్కాజిగిరి నుంచి




పోటీ చేసేందుకు అభ్యర్థిత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. అప్పుడు ఈటెల రాజేందర్‌కు అవకాశం దక్కగా మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించారు. ఈయన పెద్దపల్లి, నిర్మల్, హైదరాబాద్‌లో పల్లవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ స్థాపించి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీ నాయకత్వం వీరిద్దరి అభ్యర్థిత్వాలను ప్రకటించగానే టికెట్ కోసం ప్రయత్నించిన సుగుణాకర్‌రావు, గుజ్జుల రామకృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. గత 45 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలకోర్చి పార్టీకోసం పనిచేసిన తనలాంటి వాళ్లను విస్మరించి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మాదిరిగానే, ఎమ్మెల్సీ సీట్లను కూడా కేటాయించడం బాధాకరమని సుగుణాకర్‌రావు అసంతృప్తిని వెలుబుచ్చారు. నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈ రెండు స్థానాల్లో పార్టీ అవకాశాలను కాలదన్నుకోవడమేనని గుజ్జు రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం పార్టీ వర్గాల్లో కలకలం సృష్టిస్తున్నది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల స్థానంలో 3,89,729 మంది ఓటర్లు ఉండగా ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 82,190 మంది ఓటర్లు ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల సిరిసిల్ల జిల్లాలలో 1,76,309 ఓట్లు ఉన్నాయి. ఇవి మొత్తం ఓట్లలో 45 శాతం కావడం గమనార్హం. ఇదే విషయాన్ని పార్టీ నాయకులు ప్రస్తావిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారికి పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే గెలిచేందుకు ఎక్కువ ఛాన్స్ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

### - కాంగ్రెస్‌లో తర్జన బర్జన

మార్చి మొదటి పక్షంలో జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ మీనమేషాలు లెక్కిస్తున్నదనే అభిప్రాయం ఆ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ వి నరేందర్‌రెడ్డి, ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ నియోజకవర్గ పరిధిలో గడిచిన మూడు నెలలుగా ఓటర్ల నమోదు చేపట్టి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తు వస్తున్నారు. అయితే పార్టీ నాయకత్వం ఎవరివైపు మొగ్గు చూపుతుందన్నది ఇంకా స్పష్టం కావడం లేదు. పీసీసీ స్థాయిలో పలు మార్లు చర్చలు జరిగినా రెండు రోజుల క్రితమే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర బాధ్యులతో చర్చించిన ఇంకా అభ్యర్థి పేర్లను ప్రకటించలేదు. బీజేపీ అభ్యర్థులను ప్రకటించడంతో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం వెలువడవచ్చని అనుకుంటున్నారు.

### - బీఆర్ఎస్‌లో స్తబ్దత

ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్‌లో స్తబ్దత కనిపిస్తోంది. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, ఐఎంఏ నాయకుడు డాక్టర్ బీఎన్‌రావు, కాంగ్రెస్, బీజేపీ ఆశావాహులకు ?ధీటుగా నియోజక వర్గ పరిధిలో సభ్యత్వ నమోదు, ప్రచారం చేపడుతూ వస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ పరంగా ఏ రకమైన సన్నాహాలు జరగడం లేదు. దీంతో అసలు ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను పోటీలో నిలుపుతుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే పార్టీ నిర్ణయం ఎలా ఉన్నా కాంగ్రెస్ ఆశావహులుగా ఉన్న నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణ, బీఆర్ఎస్ ఆశావహులు రవీందర్‌సింగ్, బీఎన్‌రావు ఇండిపెండెంట్‌లుగానైనా పోటీలో ఉంటారని ప్రచారం జరుగుతున్నది. బీజేపీలో అవకాశం దక్కని నేతలు పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తారా లేక తిరుగు బాటు అభ్యర్థులుగా పోటీలో ఉంటారా అన్నది తేలాల్సి ఉన్నది.

## బహుజన రాజ్యాధికారమే

# బ్లూ ఇండియా పార్టీ లక్ష్యం..

**కుత్బుల్లాపూర్ లో పెద్ద సంఖ్యలో బిఐపి లో చేరికలు.**

**ఈడబ్ల్యూఎస్ వల్ల బీసీ , ఎస్సీ, ఎస్టీ లకు తీరని నష్టం.**

**ఈడబ్ల్యూఎస్ ను రద్దు చేయాలి..బొంగు ప్రసాద్.**



హైదరాబాద్, **(మరో ఉదయం)** : బహుజనుల రాజ్యాధికారం సాధించేందుకు బ్లూ ఇండియా పార్టీనీ స్థాపించమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు ప్రసాద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నీ బాచుపల్లి పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు అధ్యక్షుడు బొంగు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కమ్మెట భూపాల్ ల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బొంగు ప్రసాద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ 125 డివిజన్ గాజుల రామారం లోని కాపరు సతీష్ కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో 30 మంది కార్యకర్తలు బ్లూ ఇండియా పార్టీ లో చేరడం మంచి పరిణామం అని అన్నారు.బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు జనాభా దామాషా ప్రకారం వార్డు మెంబర్ నుండి పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రాతినిధ్యాన్ని కల్పించుకొనుటకు ఏర్పాటు చేయబడ్డ పార్టీ బ్లూ ఇండియా పార్టీ అని అన్నారు. దేశంలో, మరియు ఈ రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల వివరించడం జరిగింది. అలాగే ఈడబ్ల్యూఎస్ వల్ల బీసీలకు మరియు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నష్టం జరుగుతుంది కాబట్టి,%జుఔ% రిజర్వేషన్ల ను రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ దేశంలో బహుజనులకు జరుగుతున్న అన్యాయాల పట్ల యువత ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది ఈ అంశాల పట్ల నిరంతరం చైతన్యం చేస్తున్నటువంటి బ్లూ ఇండియా పార్టీ లో చేరిన వారందరికీ అభినందనలు తెలియజేసారు . నూతనంగా పార్టీలోకి చేరిన కాపరు సతీష్ యాదవ్ గారు మాట్లాడుతూ బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల పోరాటం చేస్తున్నటువంటి బ్లూ ఇండియా పార్టీలో చేరడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు ఇక నుంచి రెట్టించిన



ఉత్సాహంతో పార్టీలో పనిచేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ అమీరుద్దీన్ ప్రధాన కార్యదర్శి కమ్మెట భూపాల్ జాతీయ అధికార ప్రతినిధి మధు భూంపల్లి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ కి చెందిన నాయకులు మహేష్, అజయ్, వికాస్, చంద్రకాంత్, శ్రీకాంత్, రాజు, ఆనంద్, షాబుద్దీన్, రాజేష్, దేవదాస్, నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జనవరి 26 నుంచైనా కొత్త రేషన్‌కార్డులు ఇస్తారా.. ఇవ్వరా.. అయోమయంలో లబ్ధిదారులు




కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రజల ఎదురుచూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీ విషయంలో ఇదుగో వచ్చే.. అదిగో వచ్చే అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటనలు చేయడంతో లబ్ధిదారులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కానీ ఏడాదిగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందని ద్రాక్షలా మారాయని చెప్పవచ్చు. ప్రజా పాలన దరఖాస్తులు తీసుకొని ఏడాది గడిచింది. అయినా కొత్త రేషన్‌కార్డుల జారీ గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నిరాశే మిగులుతోంది. రాష్ట్రంలో 89.97 లక్షల తెల్లరేషన్‌కార్డులు, 2.81కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన పేరుతో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరి ంచింది. కొత్తరేషన్‌కార్డుల కోసం 10 లక్షల దరఖాస్తులు, కార్డుల్లో మార్పుల కోసం 11.33 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన దరఖాస్తులకు ముందు రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారు చాలామంది ఉన్నారు. చాలా ఏండ్లుగా కొత్త రేషన్ కార్డులు రాకపోవడంతో దరఖాస్తుదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల జారీపై ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చాలా రోజులుగా ప్రకటనలు చేస్తూ వస్తున్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల హుస్నాబాద్‌లో ప్రకటించారు. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. దీంతో ఈసారైనా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. కానీ మంత్రి చెప్పిన సమయం సమీపిస్తున్నా కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, సర్వేలు కానీ ఇప్పటి వరకు మొదలు కాలేదు. సర్కారు విధివిధానాలు, కొత్త రేషన్‌కార్డుల జారీపై స్పష్టమైన ప్రకటన జారీ చేయక పోవడంతో వీరంతా అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి అర్హతలు, విధివిధానాల రూపకల్పనకు ముగ్గురు మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోనే ఒక సబ్ కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చైర్మన్‌గా ఉండగా.. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. విధివిధానాలు రూపొందిస్తామంటూ కమిటీ పలుసార్లు భేటీ కూడా అయ్యింది. కానీ ప్రభుత్వానికి ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదు. ఈ కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు..? కొత్త కార్డులు జారీ చేసేదెప్పుడు అని ప్రజల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దీనికితోడు జనవరి 26నుంచి ఇస్తారని కొందరు, మార్చి తరువాతనే ఇస్తారని మరికొందరు మంత్రులు ప్రకటనలు ఇస్తుండడం, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియకు కనీసం అంకురార్పణ చేయకపోవడంతో చాలామంది నిరాశకు గురవుతున్నారు. దీంతో రేషన్‌కార్డుల పంపిణీపై నీలినీడలు అలుముకుంటున్నాయి. కేవలం ప్రకటనలతో మభ్యపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అభివృద్ధి వైపు ఏపీ అడుగులు

నెల్లూరు, జనవరి 1: "2024 గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుదాం.. నూతన సంవత్సరానికి స్వాగతం" అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలోని తల్పగిరి రంగనాధుడుని మంత్రి ఆనం దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రాన్ని పురోగతి వైపు నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయన్నారు. వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా అభివృద్ధి సాధిద్దామని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని... స్వయం సమృద్ధి సాధించడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికతో పని చేస్తోందని వెల్లడించారు. ఆర్థికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత నూతన పరిశ్రమలు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో పోలవరం పూర్తి చేసుకుంటామని.. జలహారం.. సాగరమాల పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలని ప్రజలు పూజలు చేయాలని కోరారు. నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం రామాయపట్నం సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు.. రామాయపట్నం పోర్టు వద్ద బీపీసీల్ ప్రాజెక్ట్‌తో అభివృద్ధి చెందబోతుందన్నారు. దగదర్తి ఏయిర్ పోర్టును పూర్తి చేసుకుంటామని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఈ ఏడాది సెలవులు ఎప్పుడెప్పుడంటే.. ఆ నెలలో ఉద్యోగస్తులకు బంపర్ బొనంజా

దుర్గమ్మ సేవలో సీఎం

మరోవైపు విజయవాడ కనకదుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎంకు ఘన స్వాగతం పలికి.. అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు సీఎం చంద్రబాబు. ఏపీ ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందేలా దుర్గమ్మ చల్లని చూపు మనకి ఉందన్నారు. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరికీ శుభం జరుగాలని, మంచి జరగాలని దుర్గమ్మను ప్రార్ధించానన్నారు. తెలుగు వారికి మంచి జరగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు మన తెలుగు వాళ్లదే, త్వరలోనే మరింత మంచిని చూస్తారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అలాగే ముఖ్యమంత్రికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వాదాలు అందజేశారు. అలాగే స్వామి వారి ఫోటో, క్యాలెండర్, డైరిని సీఎంకు టీటీడీ ఈవో అందజేశారు.

# బాలయ్య నటించిన మాస్ మసాలా మూవీ 'డాకు మహారాజ్' ఎలా ఉందంటే

## సినిమా రివ్యూ: 'డాకు మహారాజ్'




నటీనటులు: నందమూరి బాలకృష్ణబీ ప్రగ్యాజైస్వాల్, బాబీ దేవోల్, శ్రద్ధా శ్రీనాథ్, మకరందదేశ్ పాండే, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా, సచిన్ ఖేడేకర్, హిమజ, దివి, హర్షవర్ధన్ తదితరులు. కెమెరా: విజయ్‌కార్తిక్, ఎడిటింగ్: నిరంజన్ దేవరమానే, రూబెన్ సంగీతం: ఎస్.ఎస్. థమన్ నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా నిర్మాతలు: నాగవంశీ, సాయి సౌజన్య దర్శకత్వం: కె.ఎస్.రవీంద్ర (బాబీ) మాస్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.. ఆయనతో సినిమా అంటే దర్శకులకు ప్రత్యేకమైన ఉత్సాహం ఉంటుంది. సినిమా ప్రకటించి, విడుదల చేసిన గ్లింప్స్‌తోనే ఈ చిత్రం ఎంత మాసీగా ఉంటుందో చూపించాడు దర్శకుడు బాబీ. బాలయ్యలో మరో యాంగిల్ చూపించే ప్రయత్నం అనిపించింది. ఆయన నటించిన ఈ చిత్రం సంక్రాంతి గిఫ్ట్‌గా ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రంతో బాలయ్య హిట్ అందుకున్నాడా? సంక్రాంతి హిట్ పరంపరను కొనసాగించాడా? సంక్రాంతి హిట్‌కు బోణీ కొట్టాడా? అన్నది చూద్దాం. చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన కృష్ణమూర్తి(సచిన్ ఖేద్కర్)విద్యావేత్త. ఓ పెద్ద స్కూల్‌ని నడుపుతుంటాడు. తనకు పెద్ద కాఫీ ఎస్టేట్ ఉంటుంది. దాన్ని లీజుకి తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే త్రిమూర్తులు (రవి కిషన్) అక్కడ వన్య మృగాలను అక్రమంగా తరలిస్తుంటాడు. త్రిమూర్తులు అరాచకాలు హద్దుమీరడంతో పోలీసులు ఆశ్రయిస్తాడు కృష్ణమూర్తి. దీంతో పగ పెంచుకున్న త్రిమూర్తులు, కృష్ణమూర్తి మనవరాలు వైష్ణవికి ప్రాణహాని తలపెట్టడానికి కిడ్నాప్ చేస్తాడు. ఈ ఆపద నుంచి గట్టెక్కించడానికి ఆ ఇంట్లో పని చేస్తున్న మకరంద్ దేశపాండే చంబల్‌లోని మోస్ట్ వాంటెడ్ మహారాజ్ (బాలకృష్ణ)కు కబురు పెడతాడు. మహారాజ్ నానాజీగా పేరు మార్చుకొని ఆ పాపకు చ రక్షణగా ఉండటానికి వస్తాడు. అసలు ఈ మహారాజ్ ఎవరు? ఆ పాపకి తనతో వున్న సంబంధం ఏమిటి? ఈ కథలో బల్వంత్ ఠాకూర్ (బాబీ డియోల్) నందిని (శ్రద్ధా శ్రీనాథ్) ఎవరు? అసలు మహారాజ్, నానాజీగా పేరు ఎందుకు మార్చుకున్నాడు.




తన శత్రువర్గం ఎవరు అన్నది తెరపైనే చూడాలి. ఆట షురూ అంటూ పక్కా మాస్ యాంగిల్‌లో ఎంట్రీ ఇచ్చారు బాలయ్య. దిగటమే ఊచ కోత. ఇలాంటి మాస్ కథలను కొత్తగా చూపించలాంటే దర్శకులకు సవాలే. బాలయ్యలో పక్కా యాక్షన్ సినిమా అంటే అన్ని సమపాళ్లల్లో ఉండాలి. ఏదీ కూడా అటు ఇటు కాకూడదు. ఎందుకంటే బాలయ్య మాస్ యాక్షన్ సినిమాలకు డిక్షనరీవాంటి నటుడు. ఆయన డిక్షనరీలో ఇలాంటి మాస్ సినిమాలెన్నో. ఆ విషయంలో దర్శకుడ బాబీ బ్యాలెన్స్‌డ్ ఉన్నారు. కథ రొటీన్ అయినా తెరకెక్కించడంలో దర్శకుడు కొత్తదనం, ఎఫర్ట్ కనిపించింది. బాలకృష్ణకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యే కథకు చంబల్ ప్రాంతానికి తరలించి కథకు కొత్త కలర్ పూశారు. కథా నేపథ్యం మాత్రమే కాదు. యాక్షన్ పార్ట్ మొత్తం సగటు తెలుగు, మాస్ కమర్షియల్ సినిమాకి భిన్నంగా హాలీవుడ్ స్లీక్ యాక్షన్‌ని తలపించేలా చేశారు. హీరో ఎప్పుడూ చెడు మీద పోరాటం చేసి గెలుస్తాడు. అది పరమ రొటీన్ ఫార్మెట్ అయినా స్క్రీన్ ప్లే, యాక్షన్ లో చూపించిన వైవి?ధ్యం ఈ చిత్రానికి కొత్త తరహా గ్లామర్ తీసుకొచ్చింది. కృష్ణమూర్తి కుటుంబం, పాప, ఎమ్మెల్యే త్రిమూర్తులు, అతడి తమ్ముడు ఈ మూడు పాత్రలు చుట్టూ తిరిగిన కథ కాస్త నెమ్మదిగా సాగుతాయి. నానాజీగా బాలయ్య ఎంట్రీతో సినిమా జెట్ స్పీడ్ అందుకుంటుంది. ఫస్టాఫ్ పాప ఎమోషన్‌ని ఎలివేట్ చేయడానికి చాలా సమయం తీసుకున్నారు. మరోవైపు స్పెషల్ ఆఫీసర్ స్టీఫెన్ రాజ్ (షైన్ టామ్ చాకో) డాకు గురించి చేసే అన్వేషణ డాకూ పాత్ర పై ఆసక్తిని పెంచేలా ఉంటుంది. అక్కడ ఫైట్ సీక్వెన్స్ తర్వాత వచ్చే డబిడి దిబిడి సాంగ్ రాకతో థియేటర్ దద్దరిల్లింది. దర్శకుడు చెప్పినట్లుగా ఇంటర్వెల్ హైలెట్‌గా నిలిచింది. 15 నిమిషాల ఆ సీన్ అభిమానులకు పండగే. హీూంంవం) చీదీఖ) అసలు డాకూ మహారాజ్ అంటే ఏంటో, ఎవరో సెకెండాఫ్‌లో తెలుస్తుంది. నీటి కోసం అల్లాడుతున్న చంబల్ ప్రజల బాధ ప్రేక్షకులకు భావోద్వేగానికి కలిగిస్తుంది. ఆ సీన్‌లో సివిల్ ఇంజనీర్ సీతారామ్‌గా బాలయ్య కనిపించిన తీరు.. తనని డాకులా మార్చిన పరిస్థితులు బాలయ్య నేచర్‌కి సరిపడేలా ఉంది. అయితే ఇక్కడ బాలయ్యకు ఓవర్ హైప్ లేకుండా చాలా బ్యాలెన్స్‌గా చూపించారు. సెకండ్ హాఫ్‌లో హై అని చెప్పుకునే సన్నివేశాలు చాలానే ఉన్నాయి. కలెక్టర్ ప్యాలెస్ సీన్, విలన్ ఇంటి ముందు పోరాటఘట్టాలు, ఇసుక తుఫాన్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చే యాక్షన్ ఎపిసోడ్ ప్రత్యేకంగా నిలుస్తాయి. అయితే సెకెండాఫ్ ఎక్కువ శాతం విలన్ కథే నడుస్తుంది. సినిమాలో ఉన్న హై మోమెంట్స్ పక్కన పెడితే విలన్ సీన్స్ కాస్త బోర్ కొట్టిస్తాయి. హింసాత్మక సన్నివేశాలు ఎక్కువే ఉన్నాయి.

### నటీనటులు, సాంకేతిక నిపుణుల పని తీరు..

బాలయ్యకు ఈ తరహా పాత్రలో కొత్తేమీ కాదు. అలవోకగా చేసుకెళ్లిపోతారు. దబిడిదిడిబే అనేలా లౌడ్ వాయిప్ లేకుండా స్మూత్‌గా బాలకృష్ణ పాత్రను తీర్చిదిద్దారు. బాలయ్య మాత్రం కొత్తగా కనిపించారు. అయితే మాస్ అంశాలను ఆకట్టుకోవడం బాలయ్య బలం. దాంతో పాటు భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన పిండేస్తారు. కానీ ఈ సినిమాలో అది మిస్ అయింది. నీళ్లు అడిగిందన్న పాపానికి ఓ చిన్న పిల్లను, ఆ ఊరిని తగలబెట్టిన విలన్ గ్యాంగ్ ఇంటికి వెళ్లి ఊచ కోత కోసి, నందిని పాత్రధారి శ్రద్ధాతో పలికే సంభాషణల్లో బాలయ్య తరహా ఎమోషన్స్ మిస్ అయిన భావన కలిగింది. అక్కడక్కడా బాలయ్య తరహా పవర్‌ఫుల్ డైలాగ్‌లు వదిలి ఉంటే బావుండేది. ప్రగ్యా జైస్వాల్ పాత్ర ఓకే అనిపించింది. కలెక్టర్‌గా శ్రద్ధా శ్రీనాథ్ పాత్ర మంచి ప్రాధాన్యం ఉంది. నటన పరంగా కూడా ఆకట్టుకుంది. బాబీ డియోల్ ప్రజెన్స్ ఆకట్టుకుంది. ఊర్వశి రౌతేలా కాసేపు అలరించింది. దబిడిదిబిడి పాటతో ఉర్రూతలూగించింది. మకరంద్ దేశ్ పాండే చంబల్ బ్యాక్ డ్రాప్‌కి యాప్ట్ అయ్యారు. సచిన్ ఖేద్కర్, చాందిని చౌదరి, పాపగా నటించిన బాలనటి పాత్రలు డీసెంట్‌గా ఉన్నాయి. రవి కిషన్ పాత్ర గమ్మత్తుగా వుంటుంది. సందీప్ రాజ్ మేనరిజం, డైలాగ్ డిక్షన్ నవ్వులు పూయిస్తుంది. మిగతా ఆర్టిస్టులు పరిధి మేరకు నటించారు. బాలయ్యతో సినిమా అంటే తమన్‌కు డబుల్ ఎనర్జీ వస్తుంది. అఖండ తర్వాత మరోసారి పూనకాలు తెప్పించే ఆర్‌ఆర్ ఇచ్చాడు. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లో తమన్ బీజీఎం థియేటర్ అదిరిపోయేలా చేసింది. డీఓపీ విజయ్ కన్నన్ విజువల్స్ రిచ్‌గా వున్నాయి. ఎడారిలో తీసిన సన్నివేశాలు డిఫరెంట్ ఎక్సఫీరియన్స్ ఇస్తాయి.

'ఎవరైనా చదవడంలో మాస్టర్స్ చేస్తారేమో, నేను మర్డర్లు చేయడంలో మాస్టర్స్ చేశా'..

'వార్నింగ్ చచ్చే వాడు కాదు చంపేవాడు ఇవ్వాలి'.

సింహం నక్కల మీదకి వస్తే వార్ అవ్వదురా.. ఇట్స్ కాల్డ్ హంటింగ్''


# 'గేమ్ చేంజర్' మూవీ రివ్యూ

## నటీనటులు: రామ్ చరణ్, కియారా అద్వాణీ, అంజలి, ఎస్. జె. సూర్య, సముద్రఖని, శ్రీకాంత్, రాజీవ్ కనకాల, జయరామ్, నరేష్ తదితరులు




కథ: కార్తీక్ సుబ్బరాజ్ సినిమాటోగ్రఫీ: తిరు ఎడిటింగ్: సమీర్ మహ్మద్, రుబెన్ సంగీతం: ఎస్. థమన్ నిర్మాత: దిల్ రాజు, శిరీష్ స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఎస్. శంకర్ 'ఆర్ఆర్ఆర్' సినిమాతో రామ్ చరణ్ గ్లోబల్ రేంజ్‌కి చేరుకున్నాడు. ఆ సినిమా తర్వాత చరణ్ ఏం సినిమా చేస్తాడో అని అంతా అనుకుంటున్న సమయంలో లార్జర్ దేన్ లైఫ్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన శంకర్‌తో 'గేమ్ చేంజర్' సినిమా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే శంకర్‌కు కూడా ఇదే తొలి తెలుగు సినిమా. కాకపోతే.. ఈ సినిమా అనుకున్న తర్వాత, కొంతమేర షూటింగ్ పూర్తయిన తర్వాత శంకర్‌కు 'ఇండియన్ 2' కష్టాలు రావడంతో రెండు సినిమాలపై ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వచ్చిన 'ఇండియన్ 2' సినిమా భారీ పరాజయాన్ని చవిచూడటంతో.. 'గేమ్ చేంజర్'పై హైప్ డౌన్ అవుతూ వచ్చింది. కానీ ఎప్పుడైతే చిత్ర ప్రమోషన్స్ మొదలయ్యాయో, పాటలు, ట్రైలర్ విడుదలయ్యాయో.. అప్పటి వరకు ఈ సినిమాపై ఉన్న ఒపెనియన్స్ అన్నీ మారిపోయాయి. ముఖ్యంగా ట్రైలర్ తర్వాత సినిమాపై అంచనాలు మొదలవుతూ వచ్చాయి. మరోవైపు క్యాలిక్యులేషన్ వేసుకుని మరీ సినిమాలు చేసే దిల్ రాజు.. ఫస్ట్ టైమ్ ఈ సినిమా కోసం కోట్లు పెడుతుండటం కూడా సినిమాపై క్రేజ్ ఏర్పడేలా చేసింది. ఈ మధ్య టాలీవుడ్‌లో మొదలైన ఫ్యాన్స్ వార్‌తో.. మెగాభిమానులకు ఈ సినిమా చాలా ప్రెస్టీజియస్‌గా మారింది. ఇంకా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేసింది. మరి ఆ అంచనాలను ఈ సినిమా అందుకుందా? బాక్సాఫీస్ దగ్గర రామ్ చరణ్ 'గేమ్ చేంజర్'గా నిలబడే కంటెంట్ ఇందులో ఉందా? అనేది రివ్యూలో తెలుసుకుందాం. సినిమా టికెట్లు

### 'గేమ్ చేంజర్' స్టోరీ లైన్:



ఉత్తర ప్రదేశ్‌లో ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న రామ్ నందన్ (రామ్ చరణ్), తన ప్రియురాలు దీపిక (కియారా అద్వాణీ) చెప్పిన మాట కోసం ప్రయత్నించి ఐఏఎస్‌గా సెలక్ట్ అయ్యి, తన సొంత జిల్లా వైజాగ్‌కు కలెక్టర్‌గా వస్తాడు. వైజాగ్ వచ్చీ రాగానే అక్కడ ఉన్న రౌడీ షీటర్స్‌కి, రాజకీయ నాయకుల సహకారంతో దందాలు చేసే వాళ్లకి వార్నింగ్ ఇస్తాడు. ఆ వార్నింగ్‌తో మినిస్టర్ బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె. సూర్య)కి, రామ్ నందన్‌కి మధ్య వార్ మొదలవుతుంది. మరోవైపు తన తండ్రి సీఎం సత్యమూర్తి (శ్రీకాంత్) సీట్ కోసం మోపిదేవి చేయని ప్రయత్నాలు ఉండవు. అలాంటి వాడికి తలనొప్పిగా మారిన రామ్ నందన్‌ని పొలిటికల్ పవర్ ఉపయోగించి మోపిదేవి ఏం చేశాడు? మోపిదేవి ప్రయత్నాలను రామ్ నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఈ క్రమంలో సీఎం సత్యమూర్తి ఎలా చనిపోయాడు? ఆయన చనిపోతూ తన కొడుకుని కాదని.. రామ్ నందన్‌కి సీఎం సత్యమూర్తి బాధ్యతలను ఎందుకు అప్పగించాడు? అసలు అప్పన్న (రామ్ చరణ్), పార్వతి (అంజలి) ఎవరు? రామ్ నందన్ కథలోకి వారెలా వచ్చారు? అనేది తెలియాలంటే.. థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా చూడాల్సిందే.

### నటీనటుల, సాంకేతిక నిపుణుల పనితీరు:



యంగ్ అండ్ డైనమిక్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారిగా.. కాలేజ్‌లో యాంగ్రీ మ్యాన్‌గా, ఉద్యమం కోసం పరితపించే అప్పన్నగా.. మొత్తంగా మూడు రకాల పాత్రలలో రామ్ చరణ్ ఇందులో కనిపిస్తాడు. ప్రతి పాత్రకు కూడా ఆయన ప్రాణం పెట్టేశాడు. మరీ ముఖ్యంగా అప్పన్న పాత్రకు ఓ స్పెషాలిటీ ఉంటుంది. 'రంగస్థలం'ని గుర్తు చేసే ఆ స్పెషాలిటీనే సినిమాను ఓ మలుపు తిప్పుతుంది. అప్పన్న పాత్రను తన నటనతో ఎక్కడికో తీసుకెళ్లాడు చరణ్. సెకండాఫ్‌లో తన తల్లి త్యాగం తర్వాత రామ్ చరణ్ యాక్టింగ్ అందరితో కంటతడి పెట్టిస్తుంది. యాక్షన్ సన్నివేశాలు, డ్యాన్సుల్లో తనదైన మార్క్ ప్రదర్శించిన చరణ్.. టోటల్‌గా ఫ్యాన్స్‌కి సంక్రాంతి ట్రీట్ ఇచ్చేశాడు. చరణ్ తర్వాత ఈ సినిమాకు మరో పిల్లర్ ఎస్.జె. సూర్య. 'సరిపోదా శనివారం' పాత్ర కంటిన్యూటీ అన్నట్లుగా విలనిజంలోనే నవ్వులు పూయించాడు. సీఎం సీట్ కోసం తాపత్రయపడే విధానం, అది అందినట్టే అంది చేజారిపోవడం వంటి సన్నివేశాల్లోనూ, రామ్ నందన్‌తో తలపడే సందర్భాల్లోనూ సూర్య మెచ్యూర్డ్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాకు హై ఇచ్చాడు. పార్వతిగా అంజలికి చాలా మంచి పాత్ర పడింది. స్టోరీని టర్న్ చేసే పాత్ర ఆమెది. రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రను అంజలి ఇందులో చేసింది. రెండింటికీ ఆమె న్యాయం చేసింది. కియారా ఫస్టాఫ్‌లో కొన్ని సన్నివేశాలకు, పాటలకు పరిమితమైంది. ఆమె కనిపించినంత సేపూ నటనతోనూ, గ్లామర్‌తోనూ కట్టిపడేసింది. శ్రీకాంత్, సముద్రఖని, రాజీవ్ కనకాల వంటి వారంతా తమ అనుభవాన్ని చాటుకున్నారు. సునీల్‌కు కాస్త ఎక్కువ స్క్రీన్ స్పేస్ దొరికింది. నరేష్, వెన్నెల కిశోర్ రెండు సీన్లకు పరిమితమయ్యారు. ఇంకా భారీ తారాగణం ఉన్నా.. ఒకటి రెండు సీన్లకే వారు పరిమితమయ్యారు. సాంకేతికంగా ఈ సినిమా హై స్టాండర్డ్స్‌లో ఉంది. పెట్టిన ప్రతి రూపాయి తెరపై కనిపిస్తుంది. ముఖ్యంగా పాటల కోసం వేసిన సెట్స్ కిక్ ఇస్తాయి. దిల్ రాజు ఖర్చు విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదనేది ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తుంది. ప్రొడక్షన్ డిజైనింగ్, సినిమాటోగ్రఫీ, సంగీతం వేటికవే అన్నట్లుగా ఈ సినిమాకు హైలెట్‌గా నిలిచాయి. ముఖ్యంగా థమన్ తాండవమాడేశాడు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అదిరింది. పొలిటికల్ డైలాగ్స్ బాగున్నాయి. రెండు పార్ట్‌లు తీసే స్కోప్ ఉన్నా కూడా, ఒక్క పార్ట్‌కే అందునా 2 గంటల 45 నిమిషాలకే ఈ సినిమాను పరిమితం చేశాడంటే.. ఎడిటర్ ఎంతగా డ్యూటీ చేసి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇలా సాంకేతిక నిపుణులందరూ వారి ప్రతిభను కనబరిచారు. ఇక శంకర్ విషయానికి వస్తే.. కొన్నాళ్లుగా ఆయనపై ఎటువంటి వార్తలు వైరల్ అవుతున్నాయో తెలిసిందే. అయితే ఈ సినిమా తర్వాత ఆ వార్తలకు బ్రేక్ పడుతుంది. హి ఈజ్ బ్యాక్ అనేలా ఈ సినిమాతో శంకర్ నిరూపించుకున్నాడు. ఆయన దర్శకత్వ ప్రతిభ ఏంటో ఈ సినిమాతో అందరికీ మరోసారి తెలుస్తుంది.

### విశ్లేషణ:

ఈ సినిమా టైటిల్ కార్డ్స్ పడే ముందే 'ఈ సినిమాలోని పాత్రలు ఎవరినీ ఉద్దేశించినవి కావు. ఈ పాత్రలు బతికున్నా లేదా చనిపోయిన వారిని ఎవరినైనా ప్రభావితం చేసేవిగా ఉంటే అది యాదృచ్ఛికం మాత్రమే'

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com